నవతెలంగాణ

హైదరాబాద్

గురువారం | అక్టోబర్ 05, 2023 | www.navatelangana.com



ఆరు గ్యారెంటీలు ఆరు నూరైనా అమలు చేస్తామని కార్పొరేటర్ విజయ రెడ్డి అన్నారు. హాత్ సే జోడో యాత్రలో బుధవారం బంజారాహిల్స్ డివిజన్ పరిధిలోని సింగాడి కుంట బస్తీలో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంగళవారం ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఈ ప్రాంతంలో పర్యటించి వివిధ పనులకు శంకుస్థాపన చేసి తమ పార్టీ గురించి అసభ్యంగా మాట్లాడడం సమంజసం కాదన్నారు ఈ పార్టీలోనే ఆయన మంత్రి పదవి అనుభవించారన్న విషయాన్ని మర్చిపోవడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నానన్నారు. కాంగ్రెస్ వస్తుంది పేదల పక్షాన నిలుస్తుంది అని చెప్పారు. కష్టమొచ్చింది అనగానే మీకు కాంగ్రెస్ అండగా నిలుస్తుందని తెలిపారు.

నవతెలంగాణ-బంజారాహిల్స్



తెలంగాణ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మెన్ బీ వెంకటయ్య ను కలిసి పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలియజేస్తున్న బీఆర్ఎస్ గోషామహల్ నియోజకవర్గం నాయకులు, ఉద్యమకారులు అర్ వి మహేందర్ కుమార్ తదితరులు.

నవతెలంగాణ -సుల్తాన్ బజార్

నాణ్యత ప్రమాణాలు పాటించినప్పుడే సంస్థకు మనుగడ

- ఈస్ట్ హైదరాబాద్ అభివృద్ధిలో ఉప్పల్ దిక్సూచి
- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్
- నాణ్యమైన వస్త్రాలకు నిలయం సీఎంఆర్ షాపింగ్ మాల్ : సినీనటి కృతి శెట్టి





నవతెలంగాణ-ఉప్పల్

నాణ్యమైన వస్త్రాలను అందించినప్పుడే సంస్థ మనుగడ ముందుకు సాగుతుందని పశుసంవర్ధ శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఉప్పల్ లో నూతనంగా ఏర్పాటు చేసిన సీఎంఆర్ షాపింగ్ మాల్‌ను స్థానిక ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారు లక్ష్మారెడ్డి, సినీనటి కృతి శెట్టితో కలిసి బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈస్ట్ హైదరాబాద్ అభివృద్ధిలో ఉప్పల్ దిక్సూచిగా మారిందన్నారు. అన్ని రకాల అభివృద్ధిలో ఉప్పల్ ప్రథమ స్థానంలో ఉంటుందని ఆయన తెలిపారు. సీఎంఆర్ అధినేత ఫౌండర్ వెంకటరమణ మాట్లాడుతూ ప్రపంచ స్థాయి వస్త్రం సౌరభం ఉప్పల్‌లోనే లభిస్తుందని ఆయన తెలిపారు. నాణ్యమైన వస్త్రాలను తక్కువ ధరకు అందించడమే సీఎంఆర్ ప్రత్యేకత అన్నారు. సీఎంఆర్ షాపింగ్ మాల్ లో సందడి చేసిన సినీనటి కృతి శెట్టి మాట్లాడుతూ నాణ్యమైన వస్త్రాలకు నిలయం సీఎంఆర్ షాపింగ్ మాల్ అన్నారు. అనంతరం వివిధ వస్త్రాలను వీక్షించి అధునాతన డిజైన్‌లను అందించిన సీఎంఆర్‌ను ఆమె అభినందించారు. ఉప్పల్ సీఎంఆర్ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన సినీనటి కృతి శెట్టి వీక్షించడానికి ఉప్పల్ ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మందముల్ల రజిత పరమేశ్వర్ రెడ్డి, సీఎంఆర్ మీనింగ్ ఇన్ మేనేజింగ్ డైరెక్టర్ బాలాజీ , బీఆర్ఎస్ నాయకులు ఫణి తదితరులు పాల్గొన్నారు

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- కార్వాన్ టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రఫత్ తన్వీర్



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కార్వాన్ టు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రఫత్ తన్వీర్ అన్నారు. బుధవారం రహీంపుర బలరాం గల్లీలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆమె ఛాంబర్‌లో మాట్లాడారు. ఇటీవల వాతావరణ మార్పుల కారణంగా విష జ్వరాలు, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ జ్వరాలతో రోగులు వస్తున్నారని వారికి రక్త పరీక్షలు నిర్వహించి మందులను అందిస్తున్నామన్నారు. ప్రజలు చుట్టుపక్కల ప్రాంతాల్లో నీరు నిలవకుండా చూసుకోవాలని సూచించారు. దోమలు దరిచేరకుండా చూసుకోవాలన్నారు. గర్భిణులు, చిన్నపిల్లలు, వద్ధులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రతీ మంగళవారం మహిళలకు ప్రత్యేకంగా ఆరోగ్య మహిళా కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. 18 ఏండ్లు నిండిన మహిళలు సాధారణ రక్తహీనత, అయోడిన్ లోపం, అధిక బరువు, మధుమేహం, అధిక రక్తపోటు, విటమిన్ లోపం, మూత్ర సంబంధిత ఇన్ఫెక్షన్లు, నెలసరి సమస్యలు, సంతాన లేమి, మోనోపాజ్, గర్భాశయ ముఖ ద్వార, రొమ్ము, ఓరల్ క్యాన్సర్, థైరాయిడ్, ఫోలిక్ యాసి డ్, ఒబెసిటీ, వంటి దీర్ఘకాలిక రుగ్మతలకు చికిత్స అందిస్తున్నారు. ప్రతీ మంగళవారం మహి ళలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా మందులను అందిస్తున్నామన్నారు. గర్భిణులకు పౌష్టికాహారం కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ ద్వారా తల్లి, పుట్టబోయే బిడ్డకు పోషకాహారం, ఐరన్ సిరప్, ఖర్జూరం వన్ కిలో, ప్రోటీన్ 1 కిలో, నెయ్యి 500 ఎంఎల్, పోషక విలువలతో కూడిన సామాగ్రి కేసీఆర్ న్యూట్రిషన్ కిట్టులో ఉంటాయని చెప్పారు. గర్భిణులు ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవం అయితే కేసీఆర్ కిట్టు, మగ శిశువు పుడితే రూ. 12 వేలు, ఆడ శిశువు పుడితే రూ. 13 వేలు, తల్లి బిడ్డకు అవసరమైన 14 రకాల వస్తువులతో కూడిన కేసీఆర్ కిట్ అందుతుందని వారికి చెప్పారు. తమ ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల రక్త పరీక్షలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు

నియోజకవర్గం సమగ్ర అభివృద్ధికి కృషి



- ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్
- రూ. 32 లక్షలతో బాయమ్మ గల్లిలో డ్రయినేజీ పైప్ లైన్ పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-అంబర్‌పేట

అంబర్‌పేట నియోజకవర్గం సమగ్ర అభివద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. బుధవారం నల్లకుంట డివిజన్ పరిధిలోని బాయమ్మ గల్లీలోని బ్రాహ్మణ హాస్టల్ లైన్‌లో రూ. 32 లక్షల నిధులతో చేపట్టనున్న డ్రయినేజీ పైప్‌లైన్ పనులకు కార్పొరేటర్ అమతతో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే వివిధ శాఖల అధికారులతో కలిసి అక్కడి ప్రాంతాల్లో పాదయాత్రగా పర్యటించి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బస్తీలో చెట్ల కొమ్మలు బాగా పెరిగిపోయి వీధుల్లో అసౌకర్యం కలుగుతోందని స్థానికులు ఆయన దృష్టికి తీసుకురాగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే అధికారులను అక్కడికక్కడే ఆ సమస్యను పరిష్కరించ వల్సిందిగా ఆదేశించారు. అధికారులు వెంటనే సంబంధిత సిబ్బందిచే వీధుల్లో బాగా పెరిగిన చెట్టు కొమ్మలను తొలగింపజేశారు. దాంతో ఎమ్మెల్యే కి బస్తీ ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు మేడి ప్రసాద్, స్థానిక అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

బతుకమ్మ చీరలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

గోల్నాక లోని ఏకే ప్లాజా వద్ద ఏర్పాటు చేసిన బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ కార్పొరేటర్లు కన్నె ఉమా రమేష్ యాదవ్, దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్, పద్మ వెంకట రెడ్డి, మాహలక్ష్మి రామన్ గౌడ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముందస్తుగా మహిళలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ రాష్ట్ర ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఆడబిడ్డలందరూ బతుకమ్మ పండుగ నాడు కొత్త చీరలు ధరించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ పథకాన్ని ప్రారంభించారని, ఇది ఆడపడుచులకు సర్కార్ ఇచ్చే సారె అని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.





సదరం క్యాంప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ -సుల్తాన్ బజార్

దివ్యాంగుల కోసం నాంపల్లి ఏరియా ఆస్పత్రిలో సదరం క్యాంప్ ను నాంపల్లి ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ ప్రారంభించారు. బుధవారం నాంపల్లి ఏరియా ఆస్పత్రిలో దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ అందించేందుకు సదరన్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులు ఈ సదరం క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సదరం సర్టిఫికెట్‌తో ప్రభుత్వం అందించే పింఛన్, బస్సు పాస్ సౌకర్యం లాంటివి పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ హిల్స్ కార్పొరేటర్ ఆరిఫ్ రిజ్వాన్, మల్లేపల్లి కార్పొరేటర్ జాఫర్ ఖాన్, విధాన పరిషత్ డీసీహెచ్ఎస్ డాక్టర్ సునీత, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సునీత. ఆర్ ఎం ఓ డాక్టర్ రమ. ఆర్థోపెడిక్ డాక్టర్ అబ్దుల్ రాహు, హైదరాబాద్ కలెక్టరేట్ సదరం సూపర్డెంట్ ఇన్‌చార్జ్ రాములు, ఫెసిలిటీ మేనేజ్మెంట్ ఇన్‌చార్జ్ ఎం సదానంద్, వై శ్రీనివాస్ , సదరం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు



దంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- కింగ్ కోఠి క్లస్టర్ డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ పద్మజ

నవతెలంగాణ -సుల్తాన్ బజార్

విద్యార్థులు దంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కింగ్ కోఠి క్లస్టర్ డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ పద్మజ అన్నారు. బుధవారం రోహిణి ఫౌండేషన్, ఆర్‌బీఎస్ కే కింగ్ కోఠి క్లస్టర్ సంయుక్త ఆధ్వర్యంలో తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ లో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 450 మంది విద్యార్థులకు దంత, రక్తహీనత పరీక్షలు నిర్వహించారు. రక్తహీనత ఉన్న విద్యార్థినీలను గుర్తించి వారికి పోషకాహార లోపాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారికి ఐరన్, ఫోలిక్ యాసిడ్ మందులు, డెంటల్ కిట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమేష్, రోహిణి ఫౌండేషన్ చైర్మెన్ డాక్టర్ సి.హెచ్ సంపత్ రెడ్డి, డాక్టర్ హారిక, డాక్టర్ సోఫియా, పి. నర్మదా, ఫర్హాన్, ఫార్మసీ అలేఖ్య, కష్ణవేణి, సుధాకర్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తాను



- ఎమ్మెల్యే ముఠా గోపాల్
- క్రీడాకారులకు కిట్ల పంపిణీ

నవతెలంగాణ - ముషీరాబాద్

క్రీడాకారులకు తన వంతు ప్రోత్సాహం అందజేస్తానని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. భోలక్‌పూర్ డివిజన్ ఘంటసాల ప్లే గ్రౌండ్ లో గల జీహెచ్ఎంసీ ఇండోర్ స్టేడియంలో వాలీబాల్, క్రికెట్, బాక్సింగ్ కిట్ల పంపిణీ కార్యక్రమం బుధవారం జరిగింది ఈ కార్యక్రమానికి ఆయన హాజరై క్రీడాకారులకు కిట్లను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం క్రీడాకారులకు పెద్దపీట వేస్తుందన్నారు. ముషీరాబాద్ నియోజకవర్గంలో అన్ని జీహెచ్ఎంసీ స్పోర్ట్స్ మైదానాల్లో నిత్యం క్రీడలు ఆడే క్రీడాకారులకు అవసరమైన అన్ని సదుపాయాలను సమకూర్చేందుకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ స్పోర్ట్స్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్, ప్లే గ్రౌండ్ వాలీబాల్ కోచ్ ఆంజనేయులు, బీఆర్ఎస్ యువజన నాయకుడు ముఠా జై సింహా, బీఆర్ఎస్ నాయకులు ముచ్చకుర్తి ప్రభాకర్, షరీఫుద్దీన్, రాజేష్, అనిల్, జనార్దన్ గౌడ్, శంకర్ గౌడ్, కల్యాణ్, ప్రవీణ్, కరాటే కోచ్ షఫీ, చాంద్ పాషా, రహీం తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

ముషీరాబాద్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ముఠా గోపాల్ ప్రారంభించారు. బుధవారం నియోజకవర్గంలోని కవాడిగూడ డివిజన్‌లో సీసీ రోడ్డు పనులను, దోమలగూడలో వ్యాయామశాల, ఎంసీహెచ్ కోటర్స్ పార్క్ ప్రహరి పనులను స్థానిక కార్పొరేటర్ రచన శ్రీ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చకచక జరుగుతున్నాయన్నారు. త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు ముఠా జై సింహా, డివిజన్ అధ్యక్షులు వల్లాల శ్యామ్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సాయి, లక్ష్మీ గణపతి దేవాలయ చైర్మెన్ ముచ్చకతి ప్రభాకర్, పోతుల శ్రీకాంత్, కరిక కిరణ్, రాజశేఖర్ గౌడ్, బీజేపీ నాయకులు వెంకటేష్, పరిమల్ తదితరులు పాల్గొన్నారు



స్టాఫ్ నర్స్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి



- నర్సింగ్ అభ్యర్థుల డిమాండ్

నవతెలంగాణ-ముషీరాబాద్

స్టాఫ్ నర్స్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని నర్సింగ్ అభ్యర్థులు డిమాండ్ చేశారు. ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద బుధవారం వారు మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో నర్సింగ్ అభ్యర్థులు మాట్లాడుతూ. ఎం.హెచ్.ఎస్.ఆర్.బి విడుదల చేసిన 5204 పనర్స్ పోస్టులతో పాటు ఆర్థిక శాఖ ద్వార ఆమోదం పొందిన 1227 పోస్టులను కలిపి మొత్తంగా 7031 పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఒక్కటే సిలబస్, ఒకటే పరీక్ష విధానం ఉంది, కాబట్టి మరొకసారి నోటిఫికేషన్ ఇవ్వడం వల్ల ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులకు గురికాకుండా ఉంటుంది అని తెలిపారు. 2017 లో మొదటిగా 1197 పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందని.. తర్వాత వాటికి మరికొన్ని పోస్టులను కలిపి మొత్తంగా 3311 పోస్టలను భర్తీ చేశారని తెలిపారు. 1827 పోస్టుల నోటిఫికేషన్ ఇస్తే 5204 పోస్టులకు సెలక్ట్ అయిన వాళ్ళు 1827 పోస్టుల్లో జాయిన్ అవుతే ఖాళీలు ఏర్పడతాయన్నారు. ఇలా జరగకూడదనుకుంటే 7031 మొత్తం పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. ఈ ధర్నాలో వెంకటేష్, సంతోష్, గోవర్ధన్, సూర్యకుమార్, నిర్మల, తబిత, అనిత, స్రవంత మీనాక్షి, భావని, రజిన్యి నర్సింగ్ అభ్యర్థులు పాల్గొన్నారు



'అంగన్వాడీ టీచర్ల సమస్యల పరిష్కారానికి కృషి'

నవతెలంగాణ - ముషీరాబాద్

అంగన్వాడీ టీచర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని బీజేపీ సీనియర్ నాయకులు డీఎస్ రెడ్డి అన్నారు. బుధవారం ఇందిరా పార్క్ లో అంగన్వాడీ టీచర్లను కలిసి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీల పట్ల ప్రభుత్వం కక్షపూరితన్న వ్యవహరిస్తుందని అన్నారు. అంగన్వాడి టీచర్లతో ప్రభుత్వం పనులు చేయించుకుంటూ వారి సమస్యలను విస్మరించడం సరికాదన్నారు

'దోభి ఘాట్' వాసుల సమస్యల పరిష్కారానికి చర్యలు



- కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్

నవతెలంగాణ-ముషీరాబాద్

దోభి ఘాట్ ప్రాంత వాసుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ అన్నారు. ముషీరాబాద్ నియోజకవర్గం గాంధీనగర్ డివిజన్‌లోని ధోభి ఘాట్ ప్రాంత వాసుల విజ్ఞప్తి మేరకు వారి సమస్యల పరిష్కారానికై జీహెచ్ఎంసి, వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి ఆ ప్రాంతంలో కార్పొరేటర్ బుధవారం పర్యటించారు. అశోక్ నగర్ నాలాకు ఆనుకొని ఉన్న బస్తీ కారణంగా తరచూ సివరేజీ ఓవర్ ఫ్లో తో మురికి నీరు ఇండ్లలోకి చేరడం వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని స్థానికులు కార్పొరేటర్‌కు వివరించారు. స్థానికుల విజ్ఞప్తి మేరకు నూతన సివరేజీ పైప్ లైన్, నూతన షాబాద్ బండలతో ఫ్లోరింగ్ ఏర్పాటు చేయాలని అధికారులను కార్పొరేటర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ కష్ణ మోహన్, జీహెచ్ఎంసీ ఏఈ అబ్దుల్ సలామ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహేష్, బీజేపీ నగర యువ నాయకులు ఎ.వినయ్ కుమార్, ఓబీసీ మోర్చ అసెంబ్లీ కన్వీనర్ ఎం.ఉమేష్, రహమత్ ఆలి, ఆనంద్ రావు, జీహెచ్ఎంసి సిబ్బంది జగన్, రాము, స్థానికులు మల్లికార్జున్, నగేష్, జహంగీర్, పలువురు బస్తి మహిళలు పాల్గొన్నారు.

మంత్రి సమక్షంలో నాయకుల బుజ్జగింపు..!



- పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉండాలి : మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-అంబర్‌పేట

అధికార పార్టీ నాయకుల బుజ్జగింపుల పర్వం ప్రారంభమైంది. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడడానికి ముందే అంబర్‌పేట్ నియోజకవర్గంలో అసమ్మతులు చల్లార్చేందుకు నగర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ రంగంలోకి దిగారు. బుధవారం తన నివాసంలో అంబర్‌పేట నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ అసమ్మతి నేతలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. అసమ్మతి నేతలు లేవనెత్తిన అంశాలను ఆయన క్షుణ్ణంగా విన్నారు. కొన్ని తెలుసు అంటూ మరికొన్ని వింటూ పరిష్కారానికి చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు. మంత్రి కేటీఆర్ ప్రత్యేక సమయం తీసుకోని మీకు న్యాయం జరిగేలా చూస్తారని భవిష్యత్తులో పార్టీలో మరిన్ని అవకాశాలు కల్పిస్తారని అసమ్మతి నేతలను మంత్రి సముదాయించారు. నియోజకవర్గానికి చెందిన ఇన్‌చార్జ్ ఎడ్ల సుధాకర్ రెడ్డి, కార్పోరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్, మాజీ కార్పోరేటర్ కె. పద్మావతిరెడ్డి, గరిగంటి శ్రీదేవి పులిజగన్, సీనియర్ నాయకులు కె.దుర్గా ప్రసాద్ రెడ్డి, గరిగంటి రమేష్, ఎక్కాల కన్నా, బద్దుల ఓం ప్రకాష్. డాక్టర్ శిరీష యాదవ్, దూసరి శ్రీనివాస్ గౌడ్ లు ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ పై వ్యతిరేకత వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. నాలుగేండ్లలో ఎమ్మెల్యే తమతో వ్యవహరించిన తీరును మంత్రి తలసానికి వారు వివరించారు. ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ పట్ల అధిష్టానం పునరాలోచించాలని వారు కోరారు. దీనిపై మంత్రి స్పందిస్తూ పార్టీ అధిష్టానం నిర్ణయానికి అందరం కట్టుబడి ఉండాలని పార్టీ పటిష్టతకు కషి చేయాలన్నారు. త్వరలో మీ భవిష్యత్తు కోసం సీఎం కేసీఆర్ మంత్రి కేటీఆర్ చొరువ తీసుకుంటారాని మంత్రి వారికి ప్రతిపాదించారు. బీజేపీకి అవకాశం ఇవ్వోద్దని మరోసారి అంబర్ పేట నియోజకవర్గంలో బీఆర్ఎస్ జెండాను ఎగరవేయాలని సూచించారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు తోలుకునూరి కష్ణ గౌడ్, గిరిధర్ గౌడ్, మురళికష్ణ, నగేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



దళిత చైతన్యానికి ఆద్యుడు గుర్రం జాషువా

నవతెలంగాణ -సుల్తాన్ బజార్

ఆధునిక తెలుగు కవులలో స్థానం పొందిన కవి గుర్రం జాషువా అని కవి సంధ్య సంపాదకుడు ఆచార్య శిఖామణి అన్నారు. సమతా సాహితి వేదిక ఆధ్వర్యంలో మహాకవి గుర్రం జాషువా 120వ జయంతి వేడుకలు సంస్థ అధ్యక్షురాలు కాకుమాను శశి శ్రీ అధ్యక్షతన పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆచార్య శిఖామణి పాల్గొని గుర్రం జాషువా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సామాజిక ప్రయోజనాల కోసం అనేక రచనలు చేశారని పేర్కొన్నారు. తక్కువ కులంగా భావించబడ్డ కులంలో జన్మించినందు వల్ల అనేక అవమానాలు ఎదుర్కొన్నాడని తెలిపారు. దళితుల చైతన్య చైతన్యం కోసం అనేక కవితలు రాశారని తెలిపారు.

ఉద్యోగులకు ఆరోగ్య పథకం అమలు చేయాలి



- జిల్లా కార్యవర్గ సభ్యులతో డాక్టర్ ముజీబ్ అత్యవసర భేటీ

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఉద్యోగులకు ఆరోగ్య పథకం కార్డు అమలు చేయాలని టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని(ముజీబ్) ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. బుధవారం నాంపల్లి గృహకల్ప కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సభ్యులతో ఆయన అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీఆర్సీ, ఐఆర్‌తో పాటు పలు అంశాలపై చర్చించి తీర్మానించారు. అనంతరం డాక్టర్ ముజీబ్ మాట్లాడుతూ పెండింగ్‌లోని ఉద్యోగుల డీఏ వెంటనే విడుదల చేయాలని, ఆర్థిక శాఖలో పెండింగ్ బిల్లులను క్లియర్ చేయాలని కోరారు. ఉద్యోగుల సహకార సంఘాన్ని ఏర్పాటు చేయాలన్నారు. బతుకమ్మ వేడుకలు నిర్వహించాలని, డాక్టర్ కల్పనా కాంటే బదిలీపై తదుపరి చర్యలు తీసుకోవాలని తీర్మానం చేశారు. తెలంగాణ రాష్ట్ర వక్ఫ్‌బోర్డులో క్లిష్టమైన సమస్యలను, పెన్షన్ చెల్లింపు కార్యాలయ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని ఆయన విజ్ఞప్తి చేశారు. డైరీ 2024, స్పోర్ట్స్ మీట్స్‌పై చర్చించామని డాక్టర్ ముజీబ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఎస్.విక్రమ్ కుమార్, అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆర్.రాజ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ పి.వర్ధరాజు, ఉమర్ ఖాన్, కుర్రాడి శ్రీనివాస్, మహ్మద్ అబ్దుల్ ముజీబ్, ఈగ నరేష్ కుమార్, సభ్యులు సుజాత, ఖలీద్ అహ్మద్, బొలిగిద్ద శంకర్, శ్రీధర్ నాయుడు, ముఖీం ఖురేషి పాల్గొన్నారు.

నేటి నుంచి ఉచిత బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్

నవతెలంగాణ-బంజారాహిల్స్

ప్రపంచ వ్యాప్తంగా అక్టోబర్ మాసాన్ని ప్రపంచ రొమ్ము క్యాన్సర్ మాసంగా పాటిస్తారు. బంజారాహిల్స్ లోని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ వారు ఇందులో బాగంగా ఈ నెల 5(నేటి) నుంచి 20 వరకు ఉచిత రొమ్ము క్యాన్సర్ నిర్ధారణ శిబిరాన్ని నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు యాడ్ లైఫ్ గ్రౌండ్ ఫ్లోర్‌లో నిర్వహించే ఈ శిబిరంలో ఉచితంగా క్యాన్సర్ నిర్ధారణకు సంబంధించిన ప్రాథమిక పరీక్షలు నిర్వహిస్తారు. ప్రాథమిక పరీక్షల అనంతరం ఎవరికైనా వైద్యులు మామ్మోగ్రామ్ వంటి మరేదైనా వ్యాధి నిర్ధారణ పరీక్ష నిర్వహించాలని నిర్ణయిస్తే వాటి కయ్యే వ్యయంలో మామ్మోగ్రామ్ 25శాతం మరేదైనా టెస్టులకు 10 శాతం తగ్గింపు ఇవ్వడం జరుగుతుందనీ సంస్థ యజమన్యం ప్రకటించింది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు వారు సూచించారు. మరింత సమాచారం కోసం 040 23551235 నెంబర్‌ను సంప్రదించాలన్నారు. అలాగే 2354 - 040 23550967/ టెలిఫోన్ నెంబర్లను కూడా సంప్రదించొచ్చన్నారు.

బతుకమ్మ చీరలు పంపిణీ




నవతెలంగాణ-జూబ్లీహిల్స్

యూసుఫ్ గూడా డివిజన్‌లో ఆడపడుచులకు బతుకమ్మ చీరలను బుధవారం ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ పంపిణీ చేశారు. యూసఫ్ గూడా కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు రాజ్ కుమార్ పటేల్ తో కలిసి యూసఫ్ గూడా ప్రభుత్వ పాఠశాలలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సంతోష్ ముదిరాజ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి ఐలపాక నర్సింగ్ దాస్, బీఆర్ఎస్ డివిజన్ స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తోన్న ప్రభుత్వం

- ప్రధాని వ్యాఖ్యలు హాస్యాస్పదం
- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్
- సనత్‌నగర్, కంటోన్మెంట్ నియోజకవర్గాలకు చెందిన 400 మంది బీసీ కుల వృత్తిదారులకు లక్ష రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం



నవతెలంగాణ-బేగంపేట్

అన్ని వర్గాల ప్రజల అభివద్ధి, సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం పని చేస్తున్నదని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. బుధవారం వెస్ట్ మారేడ్ పల్లిలోని తన నివాసం వద్ద సనత్ నగర్, కంటోన్మెంట్ నియోజకవర్గాలకు చెందిన 400 మంది బీసీ కుల వృత్తిదారులకు లక్ష రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో నిరాదరణకు గురైన కులవృత్తులకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ నాయకత్వంలో పూర్వవైభవం తీసుకొచ్చినట్టు చెప్పారు. కులవృత్తులను ప్రోత్సహించడం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని తెలిపారు. ఆర్థిక సహాయం పంపిణీ కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందన్నారు. వృద్దులు, వికలాంగులు, వితంతువులకు ఆసరా కార్యక్రమం కింద ప్రతి నెలా ఆర్థిక సహాయం అందజేయడం వంటి అనేక కార్యక్రమాలను దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్నదని చెప్పారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం చేపట్టి పేదల సొంత ఇంటి కలను నెరవేర్చిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిది అన్నారు. ఈ కార్యక్రమంలో బెవరేజేస్ కార్పోరేషన్ ఛైర్మెన్ గజ్జెల నగేష్, బీఆర్ఎస్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్య నందిత, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఆశన్న, కార్పొరేటర్ లు హేమలత, టి.మహేశ్వరి, బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ ఛైర్మెన్ హారిక, మాజీ కార్పొరేటర్ లు అత్తిలి అరుణ గౌడ్, ఆకుల రూప, మాజీ బోర్డు ఉపాధ్యక్షుడు మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ ముఖ్యమంత్రి కావడానికి మోడీ అనుమతా?

మంత్రి కేటీఆర్ సీఎం కావడానికి ప్రధాని మోడీ అనుమతి తమకు అవసరం లేదని, ప్రధాని వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పర్యటనకు వచ్చిన ప్రధానమంత్రి మోడీ రాష్ట్రానికి కేంద్రం నుండి రావాల్సిన నిధులు, హక్కుల గురించి ఎందుకు మాట్లాడరని ప్రశ్నించారు. తమ పార్టీ, తమ ప్రభుత్వం తీసుకోవాల్సిన నిర్ణయాన్ని ప్రధాన వద్దకు వెళ్లి అడగాల్సిన అగత్యం ఏంటని అన్నారు.

ఎన్నికలు సమీపిస్తుండటంతో కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని అన్నారు. మాయమాటలతో ప్రజల వద్దకు వచ్చే ప్రయత్నం చేస్తున్నారని, ప్రజలు వారి మాటలను నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు.

అల్పాహారం అందించే ఏర్పాట్లు పూర్తి చేయాలి

- కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ జిల్లా పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఈనెల 6వ తేదీ నుంచి అల్పాహారం అందించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి రోహిణి, మన్నన్ ట్రస్ట్ డైరెక్టర్ లీనా జోసెఫ్, సంబంధిత అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనంతో పాటు అల్పాహార పథకం అమలు చేస్తున్నట్టు తెలిపారు. జిల్లాలోని 15 నియోజకవర్గాలలో ప్రతి నియోజకవర్గం నుంచి ఒక పాఠశాలలను ఎంపిక చేసి అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించాలని సూచించారు. ఈ పథకాన్ని మంత్రులు, స్థానిక ప్రజాప్రతినిధులతో ప్రారంభించాలన్నారు. ఇది చాలా మంచి పథకం అని, విద్యార్థులకు పాఠశాలలకు రావడానికి ఇష్టపడతారన్నారు. అలాగే పిల్లలు మధ్యలోనే బడి మానేడం వంటివి తగ్గి.. హాజరు శాతం పెరగడానికి దోహదపడుతుందన్నారు. అల్పాహారంలో శుభ్రమైన పుష్టికరమైన ఆహారం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని, అల్పాహారంలో ఇడ్లీ సాంబారు, కిచిడి, ఉప్మా పొంగల్, పులిహార ఉంటాయని కలెక్టర్ తెలిపారు.

నిరంతర ప్రక్రియగా అభివృద్ధిని నిర్వహిస్తున్నాం

- డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్



నవతెలంగాణ-ఓయూ

అభివద్ధిని నిరంతర ప్రక్రియగా నిర్వహిస్తున్నామని డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ తెలిపారు. బుధవారం సికింద్రాబాద్ నియోజకవర్గం లోని బౌద్ధనగర్ డివిజన్లో విస్తతంగా పర్యటించి సుమారుగా రూ.2 కోట్ల ఖర్చుతో చేపడుతున్న వివిధ అభివద్ధి పనులను ఆయన ప్రారంభించారు. స్థానిక కార్పొరేటర్ కంది శైలజ అధికారులు, నేతలతో కలిసి అంబర్ నగర్, ఎల్ నారాయణ నగర్, ఈశ్వరి బాయి నగర్, బౌద్ధనగర్, వారసిగుడా, అశోక్ నగర్, సంజీవపురం ప్రాంతాల్లో పాదయాత్రను నిర్వహించారు. బీఆర్ఎస్ యువ నేతలు తీగుల్ల కిషోర్ కుమార్, రామేశ్వర్ గౌడ్‌తో పాటు నేతలు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ మాట్లాడుతూ. సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజక వర్గాన్ని కోట్ల రూపాయల ఖర్చుతో అభివృద్ధి చేశామని తెలిపారు. ప్రజలకు అవసరమైన అన్ని మౌలిక సదుపా యాలను కల్పించామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఓ వైపు, తాము చేపడు తున్న అభివృద్ధి పనులు మరో వైపు సికింద్రాబాద్ ప్రజానీకం నుంచి తాము మెప్పును పొందేలా దోహదప డుతున్నాయని తెలిపారు. కేవలం ఎన్నికల ముందే ప్రజల్లో నిలిచేలా కాకుండా నిరంతరం ప్రజలతో మమేకమవుతున్నామని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ నేత కంది నారాయణ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రధాని మోడీ తక్షణమే క్షమాపణ చెప్పాలి



- డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి

నవతెలంగాణ-ఓయూ

సీఎం కేసీఆర్‌పై అబద్ధపు ఆరోపణలు చేసిన ప్రధాని మోడీ తక్షణమే క్షమాపణ చెప్పాలని నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రధాని వ్యాఖ్యలకు నిరసనగా బుధవారం తార్నాకలో దిష్టిబొమ్మను బీఆర్ఎస్ కార్మిక విభాగం అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి తో కలిసి దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రధాని పదవిని దిగజార్చారని మండిపడ్డారు. తెలంగాణ ఆత్మ గౌరవాన్ని కించపరచడం మోడీకి అలవాటుగా మారిందని దుయ్యబట్టారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై పార్లమెంటు సాక్షిగా ఇప్పటికే పలుమార్లు మోడీ విషం కక్కారని గుర్తు చేశారు. పునర్విభజన చట్టంలో పేర్కొన్న హామీలను తొమ్మిదేండ్లు పూర్తవుతున్నా ఏనాడు పట్టించుకోలేదని విమర్శించారు. రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తుండడంతో తెలంగాణ పై ఎక్కడ లేని ప్రేమతో నటిస్తున్నారని చెప్పారు. తెలంగాణకు మోడీ ప్రభుత్వం ఏమిచ్చిందో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. సాధారణంగా ఎన్నికల సమీపిస్తున్న రాష్ట్రాల్లో పర్యటించి పలు హామీలు గుప్పించి ప్రయోజనం పొందేందుకు ప్రయత్నిస్తారని, కానీ తెలంగాణపై మాత్రం ఎటువంటి హామీలు ఇవ్వలేదని మండిపడ్డారు.

బీజేపీ వైఖరిని తెలంగాణ సమాజం గమనిస్తోందని.. రానున్న ఎన్నికల్లో ప్రజలే కర్ర కాల్చి వాత పెడతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కుమారి హేమ సామల,రాసూరి సునీత, బీఆర్ఎస్ కార్మిక విభాగ అధ్యక్షుడు శ్రీ మోతె శోభన్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



'కేసీఆర్ చేతిలో ఆగమైన తెలంగాణ' పుస్తకావిష్కరణ

నవతెలంగాణ-ఓయూ

తెలంగాణ స్టూడెంట్స్ పొలిటికల్ జాక్ స్టేట్ ప్రెసిడెంట్ వలిగొండ నరసింహ అధ్యక్షతన ఉస్మానియా యూనివర్సిటీ పొలిటికల్ సైన్స్ సెమినార్ హాల్లో బుధవారం 'కేసీఆర్ చేతిలో ఆగమైన తెలంగాణ' పుస్తకాన్ని ముఖ్య అతిథి ప్రొఫెసర్ కోదండరాం చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పుస్తక రచయిత ప్రొఫెసర్ మంద అశోక్ కుమార్ డాక్టర్ కే వీరస్వామి ,ఎస్ ప్రేమ్ కుమార్, సాంబ లక్ష్మయ్య విద్యార్థి సంఘ నాయకులు నిజ్జన రమేష్ ముదిరాజ్, ఎస్ నాగేశ్వరరావు, జంగిలి దర్శన్, ఎన్. సుమంత్ ,రవి నాయక్, నల్ల లతవిశ్వజన్ విద్యార్థులు రీసెర్చ్ స్కాలర్స్ పాల్గొన్నారు.

తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ చీరలు పంపిణీ



నవతెలంగాణ-ఓయూ

రాష్ట్ర సంస్కతికి ప్రతిబింబం బతుకమ్మ పండుగ అని డిప్యూటీ మేయర్ అన్నారు. బుధవారం తార్నాక లోని డిప్యూటీ మేయర్ క్యాంపు కార్యాలయం వద్ద బీఆర్ఎస్ కార్మిక విభాగ అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డి తో కలిసి తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ కానుకగా చీరలు పంపిణీ చేశారు. డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ హైదరాబాద్ జిల్లా వ్యాప్తంగా 481 కేంద్రాలలో 9,40,369 చీరాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈనెల 13 తేదీ వరకు బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. ప్రకతిని పూలను ఆరాధిస్తూ స్త్రీలను గౌరవించే మహత్తర పండుగ బతుకమ్మ పండుగ సందర్భంగా చీరలను పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు.

'డబుల్' లబ్దిదారులతో డిప్యూటీ స్పీకర్ టెలీకాన్ఫరెన్స్

నవతెలంగాణ-ఓయూ

మూడో విడతలో ఎంపికైన సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన 'డబుల్' ఇండ్ల లబ్దిదరులతో డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ బుధవారం టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. మూడో విడత డ్రా లో భాగంగా సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 1770 మందికి ఇండ్లను కేటాయించారు. వారికి తూముకుంట,మురారి పల్లీ ప్రాంతాల్లో ఈ ఇండ్ల కేటాయింపు ప్రక్రియను నిర్వహించారు. ఈ సందర్భంగా టెలి కాన్ఫరెన్స్‌లో పద్మారావు మాట్లాడుతూ ఎవ్వరికి ఒక్క పైసా కూడా ఇవ్వకుండా, ఏ ఆఫీసుల చుట్టూ తిరగకుండా కేసీఆర్ ప్రభుత్వం లక్షల విలువచేసే ఈ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఉచితంగా అందిస్తోందని తెలిపారు.దళారీలను ఆశ్రయించ రాదని,ఏదైనా సమాచారానికి సితాఫలమండీ లోని తమ కార్యాలయాన్ని సంప్రదించవచ్చన్ని సూచించారు. అన్ని వేళలా అందుబాటులో ఉండే సేవలను అందిం చేందుకు తాము సిద్దమని, లబ్దిదారులు సైతం ప్రభుత్వానికి నిరంతరం మద్దతు తెలుపుతారని ఆశిస్తున్నామని పేర్కొన్నారు.

క్యాంపస్ ప్లేస్మెంట్స్‌లో 'కేఎల్ వర్సిటీ డిమ్డ్' సత్తా



నవతెలంగాణ-బంజారాహిల్స్

క్యాంపస్ ప్లేస్మెంట్స్‌లో కేఎల్ యూనివర్సిటీ విద్యార్థులు సత్తా చాటారు. అంతర్జాతీయ సంస్థ న్యూటానిక్స్ నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలలో కేఎల్ యూనివర్సిటీకి చెందిన ఏడుగురు విద్యార్థినులు ఎంపిక కాగా అందులో నలుగురు విజయవాడ, ఒకరు హైదరాబాద్‌కు చెందిన వారు ఉన్నారు. నలుగురు విద్యార్థుల కంప్యూటర్ సైన్స్ చదవగా ఒక్కరు ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ చదివారు. 50.57 వార్షిక వేతనంతో తమ విద్యార్థులు ఉద్యోగాలు దక్కించుకోవడం హర్షణీయమని యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ పార్థసారధి వర్మ అన్నారు. బుధవారం జూబ్లీహిల్స్ లోని యూనివర్సిటీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థినిలు సుజాత, ఉషశ్రీ, జాహ్నవి,లక్ష్మీ, శ్రావ్య చందన, హర్షిని,హారిక, విద్యశ్రీలను డీన్ రామకష్ణ,అడ్మిన్ డైరెక్టర్ శ్రీనివాస్ ప్రిన్సిపల్ డాక్టర్ జే,కోటేశ్వరాలతో కలిసి ఆయన సన్మానించి బ్రోచర్ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టుదల కలిగిన విద్యార్థులకు తల్లిదండ్రుల సహకారం, అద్భుతమైన ఫ్యాకల్టీ అందించిన బోధనతో ఇది సాధ్యమైందని అన్నారు. ఒకే కంపెనీలో ఏడుగురు భారీ వేతనాలతో ఎంపిక కావడం గర్వకారణం అని తెలిపారు. రానున్న కాలంలో మరింత ప్రతిభ పాటవాలు కలిగిన విద్యార్థులను ప్రపంచ పారిశ్రామిక, ఐటి కంపెనీలకు అందిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రపంచంలోనే ఉన్నత సంస్థ అయిన కంపెనీ ఉద్యోగాలు పొందడం ఎంతో ఆనందంగా ఉందని విద్యార్థునీలు తెలిపారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం, యూనివర్సిటీ అధ్యాపకుల సలహాలు సూచనలతోనే ఇది సాధ్యమైందని అన్నారు.

తక్కువ ఖర్చుతో కరోనా, డెంగ్యూకు చికిత్స



- ప్రభుత్వ వైద్యులు వసంత్ కుమార్

నవతెలంగాణ - బంజారాహిల్స్

కరోనా, డెంగ్యూ వంటి మహమ్మారులకు అత్యంత తక్కువ ఖర్చుతో తాను అందిస్తున్న చికిత్స విధానన్ని ఒక్కసారి ఆలోచించాలని సుల్తాన్ బజార్ ప్రభుత్వ వైద్యులు వసంత్ కుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రజల రక్షణ కోసం అడ్డంకులు సష్టించడం సమంజసం కాదని ప్రభుత్వం స్పందించి ఒక ప్రత్యేక బందన్ని ఏర్పాటుచేసి ప్రజలకు చౌకగా లభించే ఔషధాన్ని అందించేలా కషి చేయాలన్నారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వైద్యుల జేఏసీ అధ్యక్షుడు చివ శ్రీనివాస్ తో కలిసి ఆయన మాట్లాడారు. ఇప్పటి వరకు 9 వందలకు పైగా రోగులకు తన సొంత ఖర్చులతో చికిత్స అందించానని తెలిపారు. తాను ఆధారాలతో సహా ఐసీఎంఆర్‌కు చికిత్స విధానం గురించి తెలియజేశానని అయినా కూడా అధికారులు పట్టించుకోక పోవడం బాధాకరం అన్నారు. డెంగ్యూ వ్యాధి విషయంలో ప్లేట్ లెట్ కౌంట్ తగ్గకుండా ఈ మెడిసిన్ పనిచేస్తుందని ఇది అత్యంత తక్కువ ఖర్చుతో ఉండడం వల్ల పేద ప్రజలకు లాభం కలుగుతుందని చెప్పారు. లక్షల్లో ఖర్చు పెట్టాల్సిన అవసరం లేకుండా అత్యంత తక్కువ ఖర్చుతో వైద్యానికి ప్రభుత్వం అవకాశం కల్పించాలని, తనకు అవకాశం ఇస్తే అధికారుల ముందు చికిత్స విధానాన్ని తెలియజేయడానికి సిద్ధం అన్నారు. దీనివల్ల పేదలకు లబ్ది జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్, మెట్టు సూర్య ప్రకాష్,ఎం. శంకర్, కె. నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఎరుకలకు సీట్లు ఇవ్వాలి : కాంగ్రెస్ నేత మేడ శీను



నవతెలంగాణ-ఓయూ

ఎరుకల సామాజిక వర్గానికి చెందిన వారికి ఎమ్మెల్యే సీట్లు ఇవ్వాలని ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన కాంగ్రెస్ నేత మేడ శీను కోరారు. తెలంగాణ ఎరుకల విద్యార్థి నాయకులు నల్లగొండ సమ్మయ్యతో కలిసి ఆయన ఓయూలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. రెండు నెలలుగా ఎరుకల సామాజిక వర్గానికి చెందిన రాయపురం సాంబయ్య ఎస్టీ రిజర్వుడ్ స్థానానికి కాంగ్రెస్ పార్టీకి దర ఖాస్తు చేసుకొని ప్రజల మధ్యలో వెళుతున్నారని తెలిపారు.. గత 20, 30 సంవత్సరాలుగా ఎరుకల సామాజిక వర్గానికి చట్టసభలలో అవకాశం రాలేదని ఈసారైనా కనీసం రెండు స్థానాలు ఎరుకలకు కేటాయించాలని, అందులో ఒకటి కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు పాటుపడుతున్న రాయపురం సాంబయ్యకి కేటాయించాలని కాంగ్రెస్ విభాగానికి చెందిన విద్యార్థులు కోరారు.

రాయపురం సాంబయ్య మాట్లాడుతూ. 20, 30 సంవత్సరాలుగా గ్రామ కాంగ్రెస్ పార్టీ నుండి మండల స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి అనేక పదవులు నిర్వహించిన తాను కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాల కట్టుబడి ఉన్నానని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో రాష్ట్రం కొరకు పాటుపడినానని చెప్పారు. అలాగే కరోనా ఫస్ట్ వే కరోనా సెకండ్ వేలో కూడా పేద ప్రజలకు అణగారిన వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేసుకున్నానని తెలిపారు. తనను కాంగ్రెస్ పార్టీ గుర్తించి ఒక్క సీటు అయినా కేటాయించాలని కోరారు. ఓయూ వేదికగా ఉస్మానియా విద్యార్థులు నన్ను ఆహ్వానించినందుకు వారికికతజ్ఞతలు చెప్పారు. మీ అందరి సహకారంతో నీ కాంగ్రెస్ పార్టీ వచ్చే ఎన్నికలలో రాష్ట్రంలో అధికారులకు రాబోతున్నదన్నారు. ఓయూ విద్యార్థి నాయకులు కావేడి కష్ణ, వినయ్, ఇతర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

8 నుంచి ఛత్రపతి శివాజీ మహారథయాత్ర

నవతెలంగాణ-బంజారా హిల్స్



స్వరాజ్యం, స్వతంత్రం అనే వాటికి స్ఫూర్తి ప్రదాత ఛత్రపతి శివాజీ మహారాజ్ అని, ఈ నెల 8 వ తేదీ నుంచి 18 వ తేదీ వరకు జోగులాంబ అలంపూర్ శక్తి పీఠం నుండి ఛత్రపతి శివాజీ మహారథయాత్ర మొదటి దశను ప్రారంభించనున్నట్టు హైకోర్టు న్యాయవాది చంద్ర చార్ల హరి తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో ఈ రథయాత్ర మూడు దశలలో జరుగుతుందన్నారు. జోగులాంబ అలంపూర్ శక్తి పీఠం నుంచి ప్రారంభమై బాసర, భద్రాచలం మీదుగా భాగ్య నగరం చేరుకుంటుందన్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో తిరుపతి నుంచి శ్రీహరికోట, జోగులాంబ నుంచి శ్రీశైలం వరకు చేరుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది మద్ది రెడ్డి, శ్రీనివాస్,జయ రాజు,రామాంజనేయులు,ఛత్రపతి శివాజీ స్ఫూర్తి కేంద్రం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



బాలకృష్ణను కలసిన వల్లరపు

నవతెలంగాణ-ఓయూ

తెలుగుదేశం పార్టీ సికింద్రాబాద్ ఇన్‌చార్జ్ వల్లరపు. శ్రీనివాస్ కుమార్ బుధవారం ఎన్టీఆర్ భవన్‌లో తెలుగుదేశం నేత, సినీ నటుడు నందమూరి బాలకృష్ణను కలసి సత్కరించారు. రానున్న రోజుల్లో పార్టీ బలోపేతం గురించి చర్చించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-ఉప్పల్
గురువారం అక్టోబర్ 05. 2023 www.navatelangana.com

మృతురాలి కుటుంబానికి లక్ష్మారెడ్డి ఆర్థిక సాయం



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ కి చెందిన మాల్యాల సరోజ (టీచర్) క్యాన్సర్‌తో మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఉప్పల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఆదేశాలతో గుమ్మడి జంపా లిరెడ్డి మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజే శారు. బండారి లక్ష్మారెడ్డి చారిటబుల్ ట్రస్టు ద్వారా అనేక సేవా సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ మహిళా ప్రెసిడెంట్ పర్వీన్, రమేశ్, కాలనీ ప్రెసిడెంట్ రాజ్‌కుమార్, భారతి, అంజయ్య నర్సింగ్‌రావు, పాల్గొన్నారు.

మంత్రి హరీశ్‌రావును కలిసిన బీఎల్ఆర్



నవతెలంగాణ-కాప్రా

గత కొన్నేండ్లుగా ఉప్పల్ ప్రజలు ఎదురుచూస్తున్న 100 పడకల ఆస్పత్రి ఏర్పాటుకు జీవో రావడంతో ఆర్థిక మంత్రి హరీష్‌రావును ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి బుధవారం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి తాడూరు శ్రీనివాస్, మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ రామారావు, డివిజన్ ప్రెసిడెంట్లు ఉన్నారు.

ఆశా వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలి



- ఆశా వర్కర్స్ యూనియన్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి ఎం.రేవతి కళ్యాణి

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆశావర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలని, ఈఎస్ఐ, పీఎఫ్, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, పనిభారం తగ్గించాలని ఆశా వర్కర్స్ యూనియర్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి ఎం.రేవతి కల్యాణి కోరారు. మేరకు బుధవారం సమ్మె చేస్తున్న ఆశా కార్మికులు సమస్యలు పరిష్కరించాలని మంత్రి మల్లారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎం.రేవతి కళ్యాణి మాట్లాడుతూ ఆశా వర్కర్స్ యూనియన్ తెలంగాణ వచ్చినప్పటి నుంచి ఫిక్స్‌డ్ వేతనం కావాలని కోరుతున్నా, ప్రభుత్వం ఇప్పటివరకు పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా ఫిక్స్‌డ్ వేతనం అమలు చేయాలని, ఆశా వర్కర్లు సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్, కీసర ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వేను తక్షణమే విడుదల చేయాలి

- బీహార్ తరహాలో అన్ని రాష్ట్రాల్లో ఓబీసీ కులగణన చేపట్టాలి
- ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ చైర్మెన్ దాసర అజయ్ కుమార్ యాదవ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

సమగ్ర కుటుంబ సర్వే వివరాలను సీఎం కేసీఆర్ తక్షణమే విడుదల చేయాలని ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే చేసి ఏండ్లు గడుస్తున్నా నేటికీ విడుదల చేయకపోవడం వెనుక కుట్రలు దాగి ఉందన్నారు. సీఎం కేసీఆర్ సమగ్ర కుటుంబ సర్వేను విడుదల చేయడానికి భయపడుతున్నారన్నారు. బీహార్ తరహాలో అన్ని రాష్ట్రాల్లో ఓబీసీ కుల గణన చేపట్టాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్, బీజేపీ, ప్రాంతీయ పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఓబీసీ కుల గణన చేపట్టాలన్నారు. బీహార్ రాష్ట్ర ప్రభుత్వం బీసీ కుల గణన చేపట్టి దేశానికి ఆదర్శంగా నిలించిందన్నారు. సీఎం నితీశ్ కుమార్, డిప్యూటీ సీఎం తేజస్వినీ యాదవ్‌ను అభినందించారు.

పీహెచ్‌సీ సమస్యలు పరిష్కరించాలని వినతి



నవతెలంగాణ-ఉప్పల్

రామంతాపూర్ డివిజన్‌లోని వెంకట్‌రెడ్డి నగర్‌లోని పీహెచ్‌సీలో మౌలిక వసతులు కల్పించాలని సీపీఐ(ఎం) నాయకులు ఎర్రం. శ్రీనివాస్ అన్నారు. బుధవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వెంకట్‌రెడ్డి నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. మౌలిక వసతులు లేకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యలను పరిష్కరించాలని డీఎంహెచ్‌వో శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. సమావేశంలో సీపీఐ(ఎం) కార్యదర్శి గౌస్, వెంకటేశ్వర్లు, బాలయ్య, శ్రీనివాస్, యాదగిరి పాల్గొన్నారు.

'రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలి'



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ పరిధిలోని తిరుమలానగర్ కాలనీలో నిర్మిస్తున్న తార్‌రోడ్డు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ సూచించారు. బుధవారం రోడ్డును పరిశీలించి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు మల్లేష్‌గౌడ్, అమరేంద్రబాబు, మురళీకృష్ణ, రాజు, శంకర్‌రావు, రంగసాయి, శర్మ, స్థానిక నాయకులు సాయి కుమార్, శేఖర్‌గౌడ్, నరేందర్ పాల్గొన్నారు.

బీఎల్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆరోగ్యశ్రీ ఆయుష్మాన్ భారత్ బీమా నమోదు



నవతెలంగాణ-కాప్రా

బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్టు అధినేత బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబాలకు రూ.5లక్షల ఆరోగ్యశ్రీ ఆయుష్మాన్ భారత్ బీమా నమోదు చేయించారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బీఆర్ఎస్ నాయకురాలు మణెమ్మ ఆధ్వర్యంలో జమ్మిగడ్డ, భగత్‌నగర్ కాలనీల్లో ఆయుష్మాన్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మురళీ పంతులు, రమేష్, సత్తెమ్మ కాలనీవాసులు పాల్గొన్నారు.

కమిషనర్ నెం.5 అయినా అంతేనోయ్..!!

- స్థిరమైన అధికారి లేక మారని బోడుప్పల్ కథ
- ఐదు నెలల కిందే లెక్కల్లో తేడా.. ఎవరికీ పట్టని బాధ
- బయటపడింది రూ.32 లక్షలే.. బయటకు రాని లెక్కలెన్నో?
- ఉన్నతస్థాయి విచారణతో మరిన్ని బయటకు వచ్చే అవకాశం



నవతెలంగాణ-బోడుప్పల్

అధికారుల పర్యవేక్షణ లోపం, స్థిరమైన కమిషనర్ లేకపోవడమే బోడుప్పల్ కార్పొరేషన్ అభివృద్ధికి శాపంగా మారిందా? అంటే అవుననే సమాధానమే వస్తుంది. 2020 జనవరిలో పాలకవర్గం ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు బోడుప్పల్ కార్పొరేషన్‌కు నలుగురు కమిషనర్లు వచ్చి వెళ్లారు. ప్రస్తుతం పనిచేస్తున్న కమిషనర్ ఐదో వ్యక్తి..! గతంలో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన బోడుప్పల్ నేడు అనేక అంశాల్లో కనుమరుగైంది. పాలక మండలి ఏర్పాటు గ్రహచారమో.. అవినీతి పాపమో గానీ కమిషనర్లు ఎవ్వరూ స్థిరంగా ఉండలేకపోతున్నారు. సమన్వయం లేకపోవడం ఒక కారణమైతే.. పాలకుల ఒత్తిడితో ఎవరూ పనిచేయలేకపోతున్నారనేది స్పష్టం.

బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో 28 డివిజన్లు ఉన్నాయి. అన్ని డివిజన్లలో ఉన్న ఇండ్ల నుంచి వివిధ రకాల పన్నులను వసూళ్లు చేయడానికి 10 మంది బిల్ కలెక్టర్లు ఉన్నారు. (అవుట్ సోర్సింగ్) వారికి వార్డులు కేటాయించి ప్రతీ రోజు వారి నుంచి వర్క్ రిపోర్ట్ తీసుకుంటారు ఉన్నతాధికారులు. 2023 ఏప్రిల్ నెలలో బిల్ కలెక్టర్లు వసూళ్లు చేసిన అమౌంట్ ఎప్పటికప్పుడు కార్యాలయంలో అకౌంట్ సెక్షన్‌లో జమ చేయాలి. వసూలైన లెక్కలు కూడా రోజువారీగా కమిషనర్, ఆర్వో, మేనేజర్, అకౌంట్ మేనేజర్‌లకు సమాచారం ఇచ్చి మిషన్ అప్పగించాలి. అలా అన్ని సరి చూసుకున్నాకనే మరుసటి రోజు సదరు బిల్ కలెక్టర్లకు మిషన్ ఇవ్వాల్సి ఉంటుంది. కానీ ఐదు నెలలుగా ప్రజల నుంచి వసూళ్లు చేసిన డబ్బు రూ.32 లక్షలు కార్పొరేషన్ ఖాతాలో జమ చేయకుండా ఒక అవుట్ సోర్సింగ్ ఉద్యోగి వాడుకున్నాడంటే ఉన్నత స్థాయి అధికారుల పర్యవేక్షణ ఎక్కడ పోయిందనే విమర్శలు గుప్పుమంటున్నాయి. అది కుడా లైబ్రరీ సెస్ చెల్లింపు విషయంలో లెక్కల్లో తేడా రావడంతో ప్రస్తుత కమిషనర్ ఇంటర్నల్ ఆడిట్ చేయిస్తే విషయం బయటకు రాలేదంటే కార్పొరేషన్‌లో ఇంకా బయటపడని అవినీతి అక్రమాలేన్నో అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

అన్ని విభాగాల్లోనూ అంతే..

కార్పొరేషన్‌లోని విభాగాల్లోనూ ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా ఉంది. నగర ప్రణాళిక విభాగంలో స్థిరమైన అధికారులు లేకపోవడం, విభాగంపై పట్టు లేకపోవడంతో వందలాది అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా నిలువరించే పరిస్థితి అధికారులకు లేకుండా పోయింది. ఇంజనీరింగ్ విభాగంలోనూ అదే పరిస్థితి. ఎవరూ ఏ పనులు చూస్తున్నారో వారికే తెలియదు. ఎవరిని అడిగినా మాకు సంబంధం లేదంటూ దాటవేసే ధోరణిలో వ్యవహరిస్తున్నారు. కొన్ని వర్కుల విషయంలో టెండర్లు కాకముందే పనులు కానిచ్చి వారికి అనుకూలంగా ఉండే కాంట్రాక్టర్‌కే పనులను అప్పగిస్తారు. అనే అపవాదు ఉంది. శానిటేషన్ విభాగంలోనూ అదే పరిస్థితి దాపురించింది. ఇంటింటికీ తిరిగి రోజు విడిచి రోజు చెత్త సేకరణ చేయాలి. కానీ ఒక్కో కాలనీలో వారం రోజులు అయినా చెత్త సేకరణ చేయడం లేదని పలు కాలనీ వాసులు విమర్శిస్తున్నారు.

ఉన్నతాధికారులతో దర్యాప్తు చేయించాలి



బోడుప్పల్ కార్పొరేషన్‌లో బయటపడిన అవినీతిపై మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ విభాగం ఉన్నత స్థాయి అధికారులతో విచారణ జరిపించాలి. గతంలో జరిగిన ఆడిట్‌ను ప్రజలకు అందుబాటులో ఉంచాలి. కార్పొరేష న్‌లో అవినీతి రాజ్యమేలుతుందని అధికార పార్టీ కార్పొరేటరే ఫిర్యాదు చేశాడంటే బోడుప్పల్‌లో పాలన ఎలా సాగుతుందో అర్థం చేసుకోవాలి. ఐదు నెలల క్రితం ఏ కమిషనర్ ఉన్నారో వారిని కూడా ఈ అవినీతిలో విచారించాల్సిన బాధ్యత సీడీఎంఏ అధికారులపై ఉంది. బయటపడింది రూ.32 లక్షలే కానీ ఇంకా బయటకు రానిది ఎంతుందోతేలాలి. బిల్ కలెక్టర్లు ప్రజల నుంచి వసూళ్లు చేసిన అమౌంట్ కార్పొరేషన్‌లో బాధ్యుల కు అప్పగి స్తేనే వారికి మరుసటి రోజు బిల్లులను వసూళ్లు చేసే మిషన్ ఇస్తారు. అలాంటిది రూ.32 లక్షలు కార్పొరేషన్‌లో జమ చేయకుండా ఉంటే బిల్ కలెక్టర్లను ఇన్ని రోజులు ఎందుకు ప్రశ్నించలేదు? ఇందులో ఎవరెవరు భాగస్వాములుగా ఉన్నారో దర్యాప్తు జరిపించి చర్యలు తీసుకోవాలి.

ఎస్.సృజన సీపీఐ (ఎం) మేడిపల్లి మండల కార్యదర్శి

బీజేపీ విధానాలతో సామాజిక న్యాయం సమాధి

- కేవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యులు బాలయ్య, నామాల శీను



నవతెలంగాణ-ఉప్పల్

బీజేపీ విధానాలతో సామాజిక న్యాయం సమాధి అవుతుందని కేవీపీఎస్ మేడ్చల్ జిల్లా కమిటీ సభ్యులు బాలయ్య, నామాల శ్రీను అన్నారు. భారత రాజ్యాంగాన్ని పూర్తిగా రద్దు చేసి మనుస్మృతి ప్రవేశపెట్టడానికి ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో బీజేపీ సర్కార్ ప్రయత్నిస్తుందని ఆరోపించారు. బీజేపీ విధానాలను ప్రతిఘటించి రాజ్యాంగ లక్ష్యాలను, సామాజిక న్యాయాన్ని సాధించాలన్నారు. బుధవారం రామంతాపూర్ రాజేందర్ నగర్ చౌరస్తాలో కేవీపీఎస్ 25వ ఆవిర్భావ వేడుకలలో భాగంగా జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూలనకు 1998 అక్టోబర్ 02న కేవీపీఎస్ ఏర్పడిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అంటరానితనంపై వేలాది గ్రామాల్లో సర్వేలు నిర్వహించి దశల వారీగా పోరాటాలు చేసి ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను సాధించిందన్నారు. 30 శాతం ఉన్న దళిత గిరిజనులకు 4శాతం మాత్రమే నిధులు కేటాయిస్తే 2004 నుంచి 2013 వరకు పోరాటాలు చేసి జనాభా దామాషా ప్రకారం బడ్జెట్ కేటాయించేలా ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టాన్ని కేవీపీఎస్ సాధించిందన్నారు. చనిపోయిన దళితులను పూడ్చుకోవటానికి శ్మశాన స్థలం కోసం జీవో 1235ను సాధించిందన్నారు. 101 యూనిట్ల వరకు ఉచిత కరెంటు ఇవ్వాలని జీవో 342ను కేవీపీఎస్ సాధించిందని తెలిపారు. కులాంతర వివాహాల ప్రోత్సాహానికి జీవో 12 ప్రకారం రూ.2.50 లక్షలు చెల్లించేలా కేవీపీఎస్ ఉద్యమం చేసిందని పేర్కొన్నారు. కుల దురహంకార హత్యలకు వ్యతిరేకంగా సమరశీలంగా పోరాటం చేశామని వెల్లడించారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక దళితులపై 300రెట్లు దాడులు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. గోరక్షక దళాల పేరిట ఆర్ఎస్ఎస్, సంఘ పరివార్ శక్తులు దళితులను హత్య చేశారని వాపోయారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి 2018లో బీజేపీ కుట్ర చేసిందన్నారు. ప్రజలు ఆగ్రహంతో తోక ముడిచిందని తెలిపారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళితులపై దాడులు రోజురోజుకి పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగం అమలులో ఉంటే అందరికీ రక్షణ కల్పిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు, సామాజిక న్యాయాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత నేటితరంపై ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సమ్మెలతోనే ప్రతి సమస్యకూ పరిష్కారం

- సీఐటీయూ మండల కార్యదర్శి ఎన్. సబిత
- పెంచిన వేతనాలు,పెండింగ్ బిల్లుల సాధనకు మోకాళ్లపై నిలబడి నిరసన



నవతెలంగాణ-ఘట్కేసర్

ప్రతీ సమస్య సమ్మెలు ఉద్యమాలతో పరిష్కారం అవుతాయని సీఐటీయూ మండల కార్యదర్శి ఎన్. సబిత అన్నారు. పెంచిన వేతనాలు, పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని మధ్యాహ్న భోజనం కార్మికులు బుధవారం ఘట్‌కేసర్ మండల కేంద్రంలో మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె న్యాయమైందన్నారు. జీవో 8 ప్రకారం వేతనాలు ఏరియర్స్‌తో చెల్లించాలన్నారు. అప్పులు చేసి విద్యార్థులకు వంట సరుకులు తీసుకొచ్చి వండిపెట్టినప్పటికీ వేతనాలు పెండింగ్ ఉంచడం శోచనీయమన్నారు. అక్షయపాత్ర వంటి స్వచ్ఛంద సంస్థలకు మధ్యాహ్న భోజనాన్ని అప్పగి ంచి కార్మికులకు అన్యాయం చేయడానికి ప్రభుత్వం పూనుకుంటుందన్నారు. గుడ్లకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి, గుర్తింపు కార్డులు, పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షు రాలు పుష్ప, కార్యదర్శి శ్రీనివాస్, ఉపాధ్యక్షురాలు ప్రేమలత, సంతోష, ధనలక్ష్మి, జ్యోతి, జాకేరా తదితరలున్నారు.

చీరలతో మహిళల కండ్లలో ఆనందం

- కార్మిక శాఖమంత్రి చామకూర మల్లారెడ్డి,
- పలు చోట్ల బతుకమ్మ చీరల పంపిణీ



శామీర్‌పేటలో బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న మంత్రి మల్లారెడ్డి

నవతెలంగాణ-శామీర్‌పేట

బతుకమ్మ చీరలతో ఆడపడుచుల కండ్లలో ఆనందం కనిపిస్తుందని కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. మూడుచింతలపల్లి మండల కేంద్రంలోని రైతువేదికలో, మండల పరిషత్తు కార్యాలయంలో బుధవారం మంత్రి మల్లారెడ్డి బతుకమ్మ చీరలు, స్పోర్ట్స్ కిట్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ హారిక మురళీగౌడ్, ఎల్లూభాయిబాబు, జెడ్పీటీసీ అనితలాలి, ఎఎంసీ వైస్ చైర్మెన్ శ్రీకాంత్ రెడ్డి, వైస్ ఎంపీపీ సుజాత, ఎంపీటీసీలు నాగరాజు, సాయిబాబా, సర్పంచులు ఆంజనేయులు, రవి, రామచంద్రయ్య , బాలమణి, విష్ణువర్ధన్ రెడ్డి, ఇస్తారి, కృపాకర్ రెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షులు మల్లేష్ గౌడ్, సుదర్శన్, ప్రధాన కార్యదర్శి అనిల్‌రెడ్డి, మండల రైతుబంధు కమిటీ అధ్యక్షుడు కంఠం కృష్ణారెడ్డి తదితరులున్నారు.

జవహర్‌నగర్‌లో..

బీఆర్ఎస్ పాలనలో సంక్షేమంలో స్వర్ణయుగంగా వర్ధిల్లుతుందని, బతుకమ్మ పండుగను ఎల్లలు దాటించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని మంత్రి మల్లారెడ్డి అన్నారు. బుధవారం కార్పొరేషన్ కార్యాలయంలో ఆడబిడ్డలకు బతుకమ్మ చీరల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మంత్రి మల్లారెడ్డి, మేయర్ మేకల కావ్య, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో కమిషనర్ రామలింగం, కార్పొరేటర్లు జిట్టా శ్రీవాణి శ్రీనివాస్‌రెడ్డి, ఆశాకుమారి, నాగరాణి వెంకటేష్ గౌడ్, సంగీ తారాజశేఖర్, రాజు కుమార్, కో ఆప్షన్ సభ్యులు, పార్టీ అధ్యక్షుడు కొండలుదిరాజ్, రెడ్డిశెట్టి మహేశ్, ఉద్యమకారులు సుధాకర్, బాలారాజ్, మహేశ్, మహిళలు పాల్గొన్నారు.



జవహర్‌నగర్‌లో..

కీసరలో..

ఆడ బిడ్డల ఆత్మ గౌరవం కోసమే కేసీఆర్ బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్నారని మంత్రి మల్లారెడ్డి అన్నారు. బుధవారం దమ్మాయిగూడ మున్సిపాలిటీలో బతుకమ్మ చీరల పంపిణీ చేశారు. కార్యక్రమంలోఛైర్‌పర్సన్ వసుపతి ప్రణీతా శ్రీకాంత్ గౌడ్, వైస్ ఛైర్మెన్ నరేందర్ రెడ్డి , కౌన్సిలర్లు పావనిరెడ్డి, అనురాధ, శ్రీహరి గౌడ్ కో-ఆప్షన్ సభ్యురాలు వహీదాబేగం, మున్సిపల్ కమిషనర్ రాజమల్లయ్య, మేనేజర్ వెంకటేశం పాల్గొన్నారు.



కీసరలో..

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ నియోజకవర్గానికి 100 పడకల ఆస్పత్రి మంజూరు చేయించినందుకు బండారి లక్ష్మారెడ్డికి అభినందన తెలుపుతూ మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు చిత్రపటాలకు ఏఎస్‌రావు నగర్ డివిజన్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తాడూరు శ్రీనివాస్, బేతాళ బాలరాజు మురళీ పంతులు, షేర్ మణెమ్మ, కుమారస్వామి, శోభారెడ్డి, సాంబశివరెడ్డి, శ్రీనివాస్ గౌడ్, శంకర్ బాబు, రాజశేఖర్ రెడ్డి, నాగరాజు, మొగులయ్య, సాంబయ్య, రమేష్ ఉన్నారు.

మెడికల్ సీట్లు పెంచిన ఘనత కేసీఆర్‌దే

- మంత్రి తన్నీరు హరీశ్‌రావు
- కండ్లకోయలో సీఎంఆర్ మెడికల్ కళాశాల ప్రారంభం



నవతెలంగాణ-మేడ్చల్

రాష్ట్రంలో నాలుగు రెట్లు మెడికల్ సీట్లు పెంచిన ఘటన సీఎం కేసీఆర్‌కే దక్కిందని ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు అన్నారు. బుధవారం మంత్రులు పట్నం మహేందర్‌రెడ్డి, మల్లారెడ్డిలతో కలిసి గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కండ్లకోయలో సీఎంఆర్ మెడికల్ కళాశాలను ప్రారంభించారు. సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ..ప్రయివేట్ మెడికల్ కళాశాలలో 50శాతం పేద విద్యార్థులకు ప్రభుత్వం సీట్లు కేటాయిస్తుందన్నారు. గతంలో 2850 ఎంబీబీఎస్ సీట్లు ఉంటే నేడు ప్రతి ఏటా 10వేల మంది డాక్టర్లను తయారు చేస్తుందని తెలిపారు. ఎంబీబీఎస్ చదవడానికి రష్యా, ఉక్రెయిన్, చైనా, ఫిలిప్పైన్స్ దేశాలకు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. సీఎంఆర్ మెడికల్ కళాశాల ఏర్పాటుతో 500 పడకల ఆస్పత్రి అందుబాటులోకి రానుందని పేర్కొన్నారు. మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ.. పేదలకు వైద్య విద్యతోపాటు ఉచిత ఆరోగ్య సేవలు కల్పించడమే లక్ష్యంగా మెడికల్ కళాశాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మంత్రి మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, సీఎంఆర్ కళాశాల చైర్మెన్ గోపాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పీటీసీ శైలజరెడ్డి, ఎంపీపీ రజిత, మార్కెట్ కమిటీ చైర్మెన్ భాస్కర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దయానంద్, వైస్ చైర్మెన్ ప్రభాకర్, కౌన్సిలర్లు, సీఎంఆర్ కళాశాల సిబ్బంది తదితరలున్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయం : మంత్రి మల్లారెడ్డి



నవతెలంగాణ-మేడ్చల్

పేదల సంక్షేమ ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. బుధవారం మేడ్చల్ మండల పరిషత్, మున్సిపల్ కార్యాలయంలో మేడ్చల్ మండలనికి చెందిన 40మందికి, మున్సిపాలిటీకి చెందిన 37 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం బతుకమ్మ చీరలు, 17 గ్రామ పంచాయతీలకు స్పోర్ట్స్‌కిట్‌లను అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్మెన్ శరత్ చంద్రారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మర్రి దీపికా నర్సింహారెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ దర్గా దయాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ భాస్కర్ యాదవ్, ఎంపీపీ రజిత రాజమల్లారెడ్డి, జెడ్పీటీసీ శైలజ విజయానందారెడ్డి, వైస్ ఎంపీపీ వెంకటేష్, ఎంపీటీసీలు, సర్పంచులు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
గురువారం | అక్టోబర్ 05, 2023 | www.navatelangana.com

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-మల్కాజిగిరి

మల్కాజిగిరి మారుతి నగర్‌కు చెందిన రేవంత్ (లడ్డు) అమెరికాలో ఇటీవల హార్ట్ ఎటాక్ చనిపోయారు. వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు బుధవారం కలిసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, సతిష్ కుమార్, గుండా నిరంజన్, సంతోష్ రాందాస్, పిట్లనాగరాజు, కోటేష్, కుమార్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



మేడ్చల్ జిల్లా కండ్లకోయలో నూతనంగా ఏర్పాటు చేసిన సీఎంఆర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కళాశాల ప్రారంభోత్సవంలో మంత్రులు హరీష్ రావు , మల్లారెడ్డి , మహేందర్ రెడ్డితో కలిసి ప్రభుత్వ విప్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఎంఎస్ఐడీసీ చైర్మెన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, గోపాల్ రెడ్డి, డా. భద్రారెడ్డి, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-దుండిగల్

కాంగ్రెస్ హయాంలోనే సుస్థిర పాలన



- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోని సుస్థిర పాలన సాధ్యమని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి అన్నారు. బుధవారం గాజుల రామారం డివిజన్ చిత్తారమ్మ దేవి ఆలయ ప్రాంగణంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జగద్గిరిగుట్ట డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలన ప్రజా సమస్యలను తీర్చడం లేదని ప్రజలకే సమస్యగా మారుతుందని విమర్శించారు. అధికారులు సైతం బీఆర్ఎస్ నేతల, కార్యకర్తల కనుసన్నలలో పనిచేస్తున్నారని సామాన్య ప్రజల గోడు పట్టించుకునే నాధుడే ఈ పాలనలో కరువయ్యారని ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలోనే పేద బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందాయని ప్రస్తుతం బీఆర్ఎస్ కార్యకర్తలకు సంక్షేమ పథకాలు వర్తిస్తున్నాయని వ్యాఖ్యానించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ చరిత్ర సృష్టించబోతుందని అందుకు కార్యకర్తలు కంకణబద్ధులై పని చేయాలని సూచించారు. మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కనీస మౌలిక సదుపాయాలు అభివృద్ధికి నోచుకోని కాలనీలకు తాను అండగా ఉంటానని ప్రజా సమస్యలపై పోరాడి పరిష్కారం చేసే దిశగా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లాల్ మొహమ్మద్, కుత్బుల్లాపూర్ నియోజక వర్గం బీసీ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపునకు కృషి చేస్తాం : వెంకటేష్



- వ్యక్తి కంటే పార్టీ ప్రయోజనం ముఖ్యం

నవతెలంగాణ-మల్కాజిగిరి

నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపుకోసం సైనికుల వలే పనిచేసి వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుటామని బి బ్లాకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తమ్మట్ల వెంకటేశ్ యాదవ్ అన్నారు. బుధవారం మల్కాజిగిరి లోని శ్రీదేవీ ఫంక్షన్ హాల్లో జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం ఇరిగి నర్సింగరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. పార్టీ అమలు చేయబోతున్న 6 గ్యారంటీ హామీలు ప్రజలకు చేరినాయని అన్నారు. అధిష్టానం మీద విశ్వాసం ఉంచకుండా జిల్లా అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ పార్టీకి రాజీనామా చేయడంతో కార్యకర్తలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పార్టీ ఎవరికి టికెట్ ఇచ్చిన కార్యకర్తలు సైనికుల పనిచేసి అభ్యర్థిని గెలిపించుకున్నామని పేర్కొన్నారు. కార్యకర్తలు, నాయకులు వ్యక్తి ప్రయోజనాలను పక్కన పెట్టి పార్టీ కోసం పనిచేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీపై చేస్తున్న విమర్శలు మానుకోవాలని తీవ్రంగా హెచ్చరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర మహిళా విభాగం ఎస్సీ సెల్ చైర్మెన్ కొండేపూడి క్రిష్ణ వేణి, అల్వాల్ ఏ బ్లాక్ అధ్యక్షుడు అశోక్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సనాది శంకర్, నాయకులు శ్రీనివాస్, జీడీ సత్యనారాయణ, రాములు, రహీం, రాజమ్మ పాల్గొన్నారు.

రోడ్లను ఊడ్చుతూ ఆశావర్కర్ల వినూత్న నిరసన



- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్

నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ మండల కేంద్రంలోని నర్సాపూర్ చౌరస్తాలో తమ సమస్యలు పరిష్కరించాలని ఆశావర్కర్లు రోడ్లను ఊడుస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. ఆశావర్కర్లు చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం10వ రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ పాల్గొని మాట్లాడుతూ ఆశావర్కర్లు సమసల పరిష్కారం కోసం గత పదిరోజులుగా నివధిక సమ్మె చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం ఆశావర్కర్లను చిన్న చూపు చూస్తోందని, రాష్ట్ర ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు జరిపి వారి న్యాయపరమైన ప్రధాన సమస్యలను పరిష్కరించాలని రాజశేఖర్ పేర్కొన్నారు. తెలంగాణ వస్తే తమ జీవితాలు బాగుపడతాయని నమ్మిన ఆశావర్కర్లకు నిరాశలే మిగిలాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆశా వర్కర్లను కార్మికులుగా గుర్తించి వారికి ఫిక్స్ వేతనంగా రూ. 18 వేలు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ కల్పించి ఆశాలకు వారి చదువులను బట్టి ఏఎన్ఎం అవకాశాలు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పెద్దమనసుతో ఆశా వర్కర్లు, యూనియన్ నాయకులతో చర్చలు జరిపి వారికి న్యాయం చేయాలని రాజశేఖర్ కోరారు. ఈ కార్యక్రమంలో సౌభాగ్యమ్మ, జీనా మౌనిక, సబియా, అనిత, పుష్పనిల, కనకదుర్గ, ఎం.మౌనిక, స్వాతి, స్రవంతి, సంతోషిని పాల్గొన్నారు.

పలు ప్రాంతాలలో శంకుస్థాపన



- ఎమ్మెల్యే మధవరం కృష్ణరావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాలు విషయంలో ఎటువంటి రాజీ పడకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బుధవారం కేపీహెచ్‌బీ, బాలాజీ నగర్ డివిజన్‌లోని పలు ప్రాంతాలలో రూ. 5 కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన పాల్గొని శంకుస్థాప న చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 45 రోజులుగా సాగిన పాదయాత్రలో అక్కడక్కడ పెండింగ్‌లో ఉన్న పనులు గుర్తించి ప్రజల నుంచి స్వీకరించిన వినతులను దృష్టిలో పెట్టుకుని వెంటనే నిధులు మంజూరు చేస్తూ పనులు పూర్తి చేసేందుకు శంకుస్థాపన నిర్వహిస్తున్నామన్నారు. నియోజకవర్గంలోని దాదాపు 95 శాతం పనులు ఇప్పటికే పూర్తి చేసామన్నారు. పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్లు, డ్రయినేజీ పనులు పూర్తయితే కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఎక్కడ ఎటువంటి ఇబ్బంది ఉండదని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం కేవలం 10 సంవత్సరాల్లో ఎన్నో విజయాలు సాధించిందని, ఇందుకు నిదర్శనమే జాతీయ స్థాయిలో అన్ని రంగాల్లో ఉత్తమ రాష్ట్రంగా తెలంగాణ నిలుస్తుందన్నారు. ప్రపంచ వేదికలపై తెలంగాణ రాష్ట్రం పెట్టుబడులకు స్వర్గధామంగా మారిందన్నారు. కేటీఆర్ చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పగడాల శిరీష బాబురావు, మందడి శ్రీనివాసరావు డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్ , కో ఆర్డినేటర్ సతీష్ అరోరా, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

డ్రయినేజీ పైప్ లైన్ పనులు ప్రారంభించిన కార్పొరేటర్



నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా మెరుగైన వసతుల కల్పనే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి తెలిపారు. బుధవారం బాలానగర్ డివిజన్ పరధిలోని ఫూల్ భాగ్ కాలనీ పరధిలో రూ. 18 లక్షలతో నిధుల వ్యయంతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రయినేజీ పైప్ లైన్ పనులకు స్థానిక కార్పొరేటర్ వాటర్ వర్క్స్ మేనేజర్ అనిల్ కుమార్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి మహమ్మద్ ఖాజా, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మందడి సుదకాకర్ రెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ సోమి రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సభాపతి రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

గ్యాలరీ 78లో "ది రెసొనేటింగ్ నరేటివ్స్" పేరుతో 10 రోజుల వినూత్న కళా ప్రదర్శన



నవతెలంగాణ-సిటీబ్యూరో

మాదాపూర్‌లోని గ్యాలరీ 78 వేదికగా "ది రెసొనేటింగ్ నరేటివ్స్" పేరుతో 10 రోజుల కళాత్మక ప్రదర్శనను చేపట్టారు నలుగురు మహిళా ఆర్టిస్టులు. ఒకరు కళా రూపంలో వాస్తవిక జీవిత కథలను చెబితే మరొకరు పేయింటింగ్ రూపంలో విశ్వం అంతర్మథనాన్ని చెప్పే ప్రయత్నం చేశారు, టిష్యూ పేపర్‌తో సైతం మహిళల సాధికారత అంశాలను అతి సున్నతంగా రూపొందించిన కళారూపాలను కూడా ఇక్కడ తిలకించవచ్చు. ఈ సందర్భంగా ఈ ఆర్ట్ ఎగ్జిబిషన్ క్యూరేటర్ అమన్ ప్రీత్ కౌర్ మాట్లాడుతూ మానస ప్రియ, దీపాంజలి శేఖర్, సమీక్ష, పూణం బిస్వాస్ రూపొందిన 30 కళాకతులను ఈ నెల 10 వ తేదీ వరకు ఉదయం 11 నుంచి నుండి రాత్రి 7 గంటల వరకు వీక్షకుల ప్రదర్శనకు అందుబాటులో ఉంచామని తెలిపారు.

కమ్యూనిటిహాల్‌లకు శంకుస్థాపన చేసిన మాజీ కార్పొరేటర్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సుభాష్ నగర్ 130 డివిజన్ పరిధిలోని మైత్రి నగర్, కుమ్మరి బస్తీ ప్రియాంక నగర్‌లలో కార్పొరేటర్ వినతి మేరకు ప్రభుత్వ విప్ బీఆర్ఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు రూ.30 లక్షలతో మూడు కమిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేశారన్నారు. బుధవారం ఎమ్మెల్సీ రాజు ఆదేశాల మేరకు స్థానిక 130 డివిజన్ కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. అడిగిన వెంటనే స్పందించి నిధులు మంజూరు చేసినందుకుగాను ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు డివిజన్ ప్రజల తరపున మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, బస్తీ కమిటీ సభ్యులు మహిళలు, డివిజన్ ప్రధాన కార్యదర్శి, మహిళా అధ్యక్షురాలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సమస్యలు పాటించుకోని పాలక వర్గం



- సురభి రవీందర్ రావు

నవతెలంగాణ-కూకట్‌పల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గం, మియాపూర్ పరిధిలో ఓంకార్ నగర్ సాయిబాబా గుడి వద్ద నుండి , బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి రవీందర్ రావు మార్పు కోసం బీజేపీ అనే నినాదంతో, ప్రజా సమస్యలపై నిర్వహించే పాదయాత్ర డివిజన్ అధ్యక్షులు మాణిక్ రావు అధ్యక్షతన ప్రారంభించారు. ఈ సందర్భంగా రవీందర్ రావు మాట్లాడుతూ.. ఓంకార్ నగర్, లక్ష్మి నగర్, పర్యటించి అక్కడ వున్న సమస్యలు గురించి తెలుసుకున్నారు. 30 ఏండ్లుగా 700 కుటుంబాలు, ఓంకార్ నగర్‌లో నివాసం వుంటున్నారు కానీ, ఎలాంటి మౌలిక సదుపాయాలకు నోచుకోలేదనీ ,కనీసం త్రాగు నీరు, మరుగుదొడ్లు, కరెంటు, రోడ్లు, డ్రయినేజీ ఎలాంటి వాటికి నోచుకోలేదనీ గత ప్రభుత్వాలు ఓటెయించుకున్నాయి గాని కనీసం వాళ్ళని తిరిగి కూడా చూడట్లేదన్నారు. సమస్యలపై ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చిన, ఎన్నిసార్లు వెళ్లి కలిసిన కూడా చేస్తాము అని చెప్పి ఇప్పటివరకు సమస్యల వైపు తిరిగి కూడా చూడడం లేదని స్థానికులు చెప్తున్నారని తెలిపారు. ఎలక్షన్ సమయంలో ఓట్ల కోసం వచ్చి దొంగ హామీలు ఇచ్చి, కళ్ళ బొల్లి మాటలు చెప్పి ఓట్లు వేయించుకుని గెలిచిన తర్వాత పట్టించుకునే నాధులే లేరనీ బీజేపీ కార్యవర్గ సభ్యులు సురభి రవీందర్ రావుకి స్థానికులు తమ బాధను మొరపెట్టుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, సిద్దు, ప్రభాకర్, భాష , శివ, పాపయ్య, శ్యామ్, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

బతుకమ్మ చీరల పంపిణీని వినియోగించుకోవాలి



నవతెలంగాణ-దుండిగల్

మేడ్చల్ మల్కాగిరి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అధ్యక్షతన కమీషనర్ రామకృష్ణ రావు , కార్పొరేటర్లతో కలిసి బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా మేయర్ చేతుల మీదుగా, అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఇందులో భాగంగా మేయర్ మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలో పది కేంద్రాలను ఏర్పాటు చేసి మొత్తం 10,348 చీరలను అందజేయడం జరుగుతుందని తెలిపారు. రేషన్ డీలర్లు, మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో పంపిణీ జరుగుతుందని, చీర పొందుటకు ఆహార భద్రత గుర్తింపు కార్డు రేషన్ కార్డు ఏదైనా ఫోటో గుర్తింపు కార్డ్ తీసుకుని పంపిణీ కేంద్రాల వద్దకు చేరుకోగలరని తెలియజేశారు. కార్పొరేటర్లు విజయలక్ష్మి సుబ్బారావు, శ్రీరాములు, గాజుల సుజాత, శ్రీనివాస్ యాదవ్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

అందుబాటులో లేని మచ్చా బోల్లారం కార్యాలయం



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

ప్రజల వద్దకు పాలన ,స్థానిక సమస్యలకు సత్వర పరిష్కారం అందించేందుకు ఏర్పాటు చేసిన వార్డు కార్యాలయాలు అందుబాటులో లేకుండా పోతున్నాయి. జీహెచ్ఎంసీ పరిధిలో సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా వాటికి పరిష్కారం లభించడం లేదని, వార్డు కార్యాలయంలో ఎవరూ అందుబాటులో ఉండటం లేదనే విమర్శలు వినబడుతు న్నాయి. వార్డు కార్యాలయం ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పని చేయాలి. దీనిలో ఓ కంప్యూటర్ ఆపరేటర్‌తో పాటు సంబంధించిన అధికారులు అందుబాటులో ఉండాలి. స్థానికులు తమ సమస్యలపై వినతి పత్రాలను నిర్దీత సమయంలోనే ఇవ్వాల్సి ఉంటుంది. లేదంటే మధ్యాహ్నం 3నుంచి సాయంత్రం 5 గంటల వరకు కంప్యూటర్ ఆపరేటర్‌కు ఫిర్యాదులు అందించవచ్చని గతంలో అధికారులు చెప్పారు. కార్యాలయానికి వచ్చిన వ్యక్తి నుంచి సమస్యల వివరాలు తెలుసుకుని అధికారులు వాటి పరిష్కారానికి కృషి చేస్తారని జీహెచ్ఎంసీ అధికారులు వెల్లడించారు. అయితే దీనికి విరుద్ధంగా మచ్చ బొల్లా రం డివిజన్ పరిధిలోని వార్డు కార్యాలయం ఉంది. పేరుకు మాత్రమే ఇది వార్డు కార్యాలయమని, ఇది ఎప్పుడూ మూసి వేసి ఉంటుందని, ఎప్పుడైనా తెరిస్తే ఇందులో ఇద్దరు, ముగ్గురు సిబ్బంది తప్ప ఎవరూ కనబడరని స్థానికులు వాపోతున్నారు. ఏదైనా సమస్య గురించి వచ్చి చెబుతామంటే ఖాళీ కుర్చీలు దర్శనమిస్తాయని, కనీసం ఫోన్ చేద్దామన్నా కూడా ఫోన్ కూడా ఎవరూ లిఫ్ట్ చేయరని స్థానికులు ఆవేదన వ్యక్తంచేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు, పాలకులు గొప్పలు చెబుతున్నారు తప్ప, ఆచరణలో ఏలాంటి ఫలితం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. ఇకనైనా అధికారులు వార్డు కార్యాలయంలో ఉండి ప్రజల సమస్యలను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

మేయర్ అధ్యక్షతన అధికారులతో సమావేశం



నవతెలంగాణ-దుండిగల్

మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అధ్యక్షతన కమిషనర్ రామకృష్ణతో కలిసి ఎన్ఎంసీ ఆయా విభాగాల అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ పరిధిలో రోడ్డు నిర్మాణ పనులు, మరమ్మత్తులు, ప్యాచ్ వర్క్ పనుల గురించి చర్చించారు. అదే విధంగా ఆయా డివిజన్ పరిధిలో చెత్త తొలగింపు శుభ్రం, కొన్ని డ్రయినేజీ నాలాల పై మూతలు ఏర్పాటు, ప్లాస్టిక్ కవర్ల వాడకం నిషేధం ప్రజలలో అవగాహన సదస్సు నిర్వహించారు. పలు నిర్మాణ అభివృద్ధి పనులు, రాబోయే బతుకమ్మ వేడుకలు సందర్భంగా కార్పొరేషన్ పరిధిలో బతుకమ్మ చీరల పంపిణీ, బతుకమ్మ ఘాట్‌ల వద్ద ఏర్పాటు, భద్రత వంటి అంశాలపై అధికారులతో, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు విజయలక్ష్మి సుబ్బారావు, గాజుల సుజాత, ఎన్ఎంసీ ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధియే నా లక్ష్యం ఎమ్మెల్యే



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 129 సూరారం డివిజన్ పరిధిలో 122వ రోజు ప్రగతి యాత్రలో భాగంగా బుధవారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్య అతిధిగా, డివిజన్ అధ్యక్షులు, స్థానిక నాయకులతో కలిసి పాద యాత్ర నిర్వహించారు. పాదయాత్రలో భాగంగా, నెహ్రు నగర్‌లో రూ. 93.2 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, మార్కండేయ నగర్‌లో రూ. 23.6 లక్షలతో చేపట్టనున్న భూగర్భ డ్రయినేజీ నిర్మాణ పనులకు, బసవతారకం నగర్‌లో కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు, సంజయ్ గాంధీ నగర్ - బిక్కు భాయ్ బస్తీలో రూ. 15.00 లక్షలతో చేపట్టనున్న భూగర్భ డ్రయినేజీ నిర్మాణ పనులకు, సంజయ్ గాంధీలో రూ. 137.9 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు, భూగర్భ డ్రయినేజీ నిర్మాణ పనులకు, కళావతి నగర్‌లో రూ. 10.00 లక్షలతో కమ్యూనిటీ హాల్, శ్రీ భ్రమరాంబా మల్లికార్జున స్వామి టెంపుల్కు పూర్తయిన రోడ్డు, రాజీవ్ గాంధీ నగర్‌లో రూ. 100.00 లక్షలతో చేపట్టనున్న భూగర్భ డ్రయినేజీ, సీసీ రోడ్డు, నిర్మాణ పనులకు, కమ్యూనిటీ హాల్, వెంకట రాంనగర్ నగర్‌లో కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు, శ్రీరాంనగర్ లో రూ. 100.00 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు, భూగర్భ డ్రయినేజీ నిర్మాణ పనులకు, వైష్ణవి నగర్‌లో రూ. 67.00 లక్షలతో చేపట్టనున్న భూగర్భ డ్రయినేజీ నిర్మాణ పనులకు, వేమారెడ్డి నగర్ కమ్యూనిటీ హాల్, సీసీ కెమెరాలు, సోనియా గాంధీ నగర్‌లో రూ. 49.8 లక్షలతో చేపట్టనున్న భూగర్భ డ్రయినేజీ నిర్మాణ పనులకు, శ్రీకృష్ణ నగర్‌లో రూ. 9.5 లక్షలతో చేపట్టనున్న భూగర్భ డ్రయినేజీ నిర్మాణ పనులకు, కమ్యూనిటీ హాల్, సూరారంలో రూ. 41.8 లక్షలతో చేపట్టనున్న భూగర్భ డ్రయినేజీ, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, కమ్యూనిటీ హాల్, విశ్వకర్మ కాలనీ లో రూ. 16 లక్షలతో చేపట్టనున్న భూగర్భ డ్రయినేజీ నిర్మాణ పనులకు, పాదయాత్ర చేస్తూ పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసారు. ఈ సందర్భంగా బస్తీ వాసులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేని ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజక వర్గంను అభివృద్ధిలో ముందుంచడమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ నాయకత్వంతోనే సాధ్యం అయితుందని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి వహిస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. కోట్ల రూపాయల నిధులతో అనేక అభివృద్ధి పనులు పూర్తి చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ అధ్యక్షులు, వివిధ శాఖల అధికారులు, వివిధ శాఖల చైర్మెన్లు, డివిజన్ అధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, సంక్షేమ సంఘాల నాయకులు సభ్యులు, మహిళా నాయకురాలు, కాలనీ బస్తీ వాసులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు బుధవారం శంభీపూర్ కార్యాలయంలో కలిశారు. మౌళిక వసతులు కల్పించాలని వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ సంబంధిత అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్ల పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-దుండిగల్



వికలాంగుడికి వీల్ సైకిల్ అందజేత



నవతెలంగాణ- వనస్థలిపురం

శ్రీశ్రీశ్రీ సద్గురు భం అన్వరానంద బాబా వనస్థలిపురం సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం వికలాంగుడికి వీల్ సైకిల్ అందజేశారు. ఈ సందర్భంగా సేవా సమితి నాయకుడు బద్దం వినోద్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వికలాంగులకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. సేవా సమితి ఆధ్వర్యంలో ఇకముందు కూడా వికలాంగులను ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సంజీవ్ రెడ్డి, సుబ్బా రెడ్డి, నాయుడు, శ్రీ రామ్ తదితరులు పాల్గొన్నారు.

డ్రయినేజీ పైపులైన్‌ను పరిశీలించిన కార్పొరేటర్



నవతెలంగాణ - వనస్థలిపురం

బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాయి రామ్ కాలనీలో డ్రయినేజీ పైప్ లైన్ పొంగి..మురుగు నీరు రోడ్లపై చేరి ఇబ్బం దికరంగా ఉందని కాలనీ వాసులు కార్పొరే టర్ మొద్దు లచ్చిరెడ్డి దృష్టికి తీసు కెళ్లారు. వెంటనే స్పందించిన కార్పొరేటర్ బుధవారం సంబంధిత జలమండలి మేనేజర్ సిరి వెన్నెలతో కలిసి డ్రైనేజ్ పైప్ లైన్లను పర్యవేక్షించారు. తర్వాత సంబంధిత వాహనంతో డ్రయినేజీని శుభ్రం చేయించారు. మరల ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని జలమండలి అధికారికి సూచించారు. పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి ముడుపు సందీప్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, సెక్రటరీ వెంకటేశ్వర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ సంజీవరెడ్డి, జాయింట్ సెక్రెటరీ కోటేశ్వరరావు, అడ్వైజర్ చౌదరి,ఆర్గనైజింగ్ సెక్రటరీ గిరిధర్, గౌస్ పాల్గొన్నారు.

‘ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకం’



నవతెలంగాణ - ధూల్‌పేట్

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకం అని జీహెచ్ఎంసీ చార్మినార్, మలక్ పేట్ స్వీప్ (సిస్టమాటిక్ వోటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్) నోడల్ అధికారులు శ్రీనివాస్ రెడ్డి, రామచందర్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ సిటీ కళాశాల సోషల్ సైన్సెస్ విభాగాలు ఓటు నమోదు, వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం 18 ఏండ్లు నిండిన దేశ పౌరులందరికీ కుల, మత, ప్రాంత, లింగ, జాతి, భాష భేదం లేకుండా కల్పించిన ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలన్నారు. మెరుగైన సమాజం కోసం యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు. భారత ఎలక్షన్ కమిషన్ ఇటీవల సాంకేతికతను వినియోగించి స్కానర్ ద్వారా, మొబైల్ యాప్ ద్వారా ఓటు హక్కును ఎలా నమోదు చేసుకోవచ్చో వివరించారు. ఓటు హక్కు అవగాహన, నమోదు కోసం ప్రతి కళాశాలలో అధ్యాపకులు, విద్యార్థులతో ఒక క్లబ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్. ఐజాజ్ సుల్తానా మాట్లాడుతూ.. రాజ్యాంగం ఇచ్చిన ఓటు హక్కు వలననే ప్రజాస్వామ్యపాలన ఏర్పడిందని, ఆ హక్కును ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా నిష్పక్షపాతంగా ఉపయోగించుకోవాలని అన్నారు. మనం ఎన్నుకునే నాయకులను బట్టి మన భవిష్యత్ బాగోగులు ఉంటాయని, అందువలన విద్యార్థులు ప్రజాస్వామ్య పరిరక్షణ చోదకులు కావాలని అన్నారు. డాక్టర్.ఏ.శంకర్ కుమార్, డాక్టర్.కృష్ణవేణి నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్.రత్న ప్రభాకర్, డాక్టర్.భాస్కర్, లతారాణి, పి.శాంతి, డాక్టర్.తిరుపతి, డాక్టర్.ఝాన్సీరాణి, డాక్టర్.జయా కాగడా, డాక్టర్.రవికుమార్, ఎన్‌సీసీ కాడెట్లు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం

- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



నవతెలంగాణ-హయత్ నగర్

ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం అవుతున్నాయని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. హయత్ నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలల్లో దాదాపు రూ.9 కోట్ల 50 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులకు బుధవారం కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత్ బెంజ్ షోరూం నుండి జగదాంబ కాలనీ మీదుగా రాఘవేంద్ర నగర్ వరకు సీవరేజ్ వాటర్ లైన్స్, నేషనల్ హైవే కాలనీ నుంచి జగదాంబ కాలనీ వరకు సీసీ రోడ్లు, శారద నగర్ కాలనీ నందు 300 ఏం.ఏం.డయా ఎస్.డబ్ల్యూ.జీ పనులు, ముదిరాజ్ కాలనీ నందు 300/250 ఏం.ఏం.డయా యూ.జీ.డి.పనులు, పీ అండ్ టీ కాలనీ నందు యూ.జీ.డి.పైప్ లైన్లు, సాయిబాబా కాలనీ నందు 200 ఏం.ఏం.డయా ఎస్.డబ్ల్యూ.జీ, హనుమాన్ నగర్ నందు యూ.జీ.డి.పనులు, విద్యానగర్ కాలనీ నందు యూ.జీ.డి, లక్ష్మీప్రియ కాలనీ నందు 450 ఏం.ఏం.డయా.ఆర్.సి.సి.ట్రంక్ లైన్, గజ్జి పుల్లయ్య కాలనీ నందు 200 ఏం.ఏం.డయా ఎస్.డబ్ల్యూ.జీ, సత్యనారాయణ కాలనీ నందు యూ.జీ.డి, మారం అపార్ట్మెంట్ వెంకటాద్రి కాలనీ నుంచి గాయత్రి నగర్ కాలనీ వరకు సీ.సీ.రోడ్లు, సావిత్రి భాయ్ పూలే కాలనీ నందు 200 ఏం.ఏం.డయా యూ.జీ.డి, సూర్య నగర్ కాలనీ నందు 200 ఏం.ఏం.డయా యూ.జీ.డి, పరమేశ్వర కాలనీ నందు 250/200 ఏం.ఏం.డయా యూ.జీ.డి, సత్య నగర్ కాలనీ నందు 200 ఏం.ఏం.డయా యూ.జీ.డి, వసంత్ నగర్ కాలనీ నందు 300,200 ఏం.ఏం.డయా ఎస్.డబ్ల్యూ.జీ, కాస్ బాగ్ కాలనీ నందు 300 ఏం.ఏం.డయా ఎస్.డబ్ల్యూ.జీ పనులకు శంకుస్థాపన చేసినట్లు వివరించారు. ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలో చేస్తున్న అభివృద్ధిని ఇతర నియోజకవర్గ ఎమ్మెలు చూసి..తమ తమ నియోజకవర్గాలను ఇలాగే అభివృద్ధి చేసుకోవాలని అంటున్నారని సుధీర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఎల్బీనగర్ నుంచి హయత్ నగర్ వరకు మెట్రో రైలు పొడిగిస్తున్నట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సామ తిరుమలరెడ్డి, డివిజన్ అధ్యక్షులు చెన్నగొని శ్రీధర్ గౌడ్, ఎల్బీనగర్ వాటర్ వర్క్స్ 10ఏ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, మేనేజర్ రాజ్ గోపాల్, నాయకులు భాస్కర్ సాగర్, గుడాల మల్లేష్ ముదిరాజ్, మల్లీశ్వరి రెడ్డి, రాకేశ్, గుత్తా లక్మణ్ రెడ్డి, గుజ్జ జగన్ మోహన్, దీపావళి శ్రీకాంత్, స్కైలాబ్, ఇంద్రకరణ్ రెడ్డి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ చీరల పంపిణీతో ‘చేనేత’లో వెలుగులు



నవతెలంగాణ- నాగోలు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన బతుకమ్మ చీరల పంపిణీ.. చేనేత కళాకారుల జీవితాలలో వెలుగులు నింపుతుందని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. నాగోలు డివిజన్‌లోని ఫతుల్లగూడ 58 సర్వే నెంబర్ కాలనీలో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మన ఆడపడుచులను తోబుట్టువులు గా భావించి బతుకమ్మ పండుగ కానుకగా చీరలను పంపిణీ చేయడం గర్వించదగ్గ విషయమని అన్నారు. తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండి, అర్హులైన ప్రతి ఒక్క మహిళ బతుకమ్మ చీరలను తీసుకోవాలని సూచించారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా పండగలను పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతే కేసీఆర్ నాయకత్వంలో బతుకమ్మ పండుగను అధికారికంగా ఘనంగా నిర్వహిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అనంతుల రాజిరెడ్డి, బీఆర్ఎస్ నాగోల్ డివిజన్ అధ్యక్షులు తూర్పాటి చిరంజీవి, నాగోలు డివిజన్ మాజీ కార్పొరేటర్ చెరుకు సంగీత ప్రశాంత్ గౌడ్, ఆయా శాఖల అధికారులు, మహిళలు పాల్గొన్నారు.

మున్సిపల్ జోన్ కార్యాలయం ఎదుట ధర్నా



నవతెలంగాణ - ఎల్బీనగర్

ఎల్బీనగర్ జీహెచ్ఎంసీ మున్సిపల్ జోన్ కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ కార్మికులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. యేసు రత్నం మాట్లాడుతూ ఎల్బీనగర్ జోన్ ప్రాంతంలో మున్సిపల్ కార్మికులకు కట్ చేసిన తొమ్మిది రోజుల వేతనాన్ని వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎల్బీనగర్ జోన్ ప్రాంతంలో జనాభాకు అనుగుణంగా పారిశుద్ధ్య కార్మికులను కూడా పెంచాలని అధికారులను కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ విధానాన్ని రద్దు చేస్తానని..తెలంగాణ ఉద్యమంలో సీఎం కేసీఆర్ అన్నారని గుర్తు చేశారు. ఇప్పటివరకూ రెండు సార్లు సీఎం అయిన కేసీఆర్..జీహెచ్ఎంసీలో పనిచేసే కార్మికులను ఏ ఒక్కరిని కూడా పర్మినెంట్ చేయలేదని మండిపడ్డారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని హైకోర్టు తీర్పు ప్రకారం పర్మినెంట్ చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులను బానిసత్వంలోకి నెట్టే 4 లేబర్ కోడ్‌లను చేయాలని డిమాండ్ చేశారు. పారిశుద్ధ సేవలలో ప్రైవేటీకరణ చర్యలను ఉపసంహరించాలన్నారు. రాంకీ తదితర ప్రైవేట్ కంపెనీలతో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేయాలని అన్నారు. బయోమెట్రిక్ హాజరు పట్టికలో జరుగుతున్న అవకతవకలను అరికట్టాలని, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. కార్మికులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించి, ఉచిత బస్సు పాస్ సౌకర్యం కల్పించాలని అన్నారు. కార్మికులకు ప్రమాదం జరిగి మరణిస్తే..వారి కుటుంబానికి రూ.20 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలన్నారు. కార్మిక సమస్యలను పరిష్కరించకపోతే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ ధర్నాలో తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్, రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు డి. రాములు ఎల్బీనగర్ జోన్ ఏఐటీయూసీ నాయకులు మద్దిలేటి, కార్మికులు భాగ్యమ్మ సుమతమ్మ, లక్ష్మమ్మ, కృష్ణవేణి, అరుణ, గుణమ్మ, సుగుణమ్మ ,యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎల్బీనగర్ నియోజకవర్గం ఓటర్లు 5,66,814



నవతెలంగాణ - ఎల్బీనగర్

ఢిల్లీ ఎన్నికల కమిషన్ అధికారులు తెలంగాణ రాష్ట్రంలో పర్యటించనున్న నేపథ్యంలో అధికారులు ఎల్బీనగర్ నియోజకవర్గం ఓటర్స్ జాబితాను విడుదల చేశారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలోని అసెంబ్లీ ఎన్నికల ఓటర్ల సంఖ్యను అధికారులు బుధవారం ప్రకటించారు. ఎల్బీనగర్‌లో మొత్తం ఓటర్ల సంఖ్య 5 లక్షల 66 వేల 814 ఓటర్లు ఉన్నట్లు అధికారులు తెలిపారు. అందులో పురుషుల ఓట్లు రెండు లక్షల 96, 17, మహిళల ఓట్లు 2 లక్షల70 వేల 6 96, ఇతరుల ఓట్లు 101 ఉన్నట్లు అధికారులు వివరించారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో మొత్తం పోలింగ్ స్టేషన్స్ సంఖ్య 570 ఉన్నట్లు పేర్కొన్నారు. పోలింగ్ స్టేషన్స్ లొకేషన్స్ 235 ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఎన్నికల కమిషన్ అధికారులు రాష్ట్రంలో పర్యటిస్తున్న నేపథ్యంలో ఎల్బీనగర్ జీహెచ్ఎంసీ అధికారులు నియోజకవర్గంలోని ఓటర్ల సంఖ్యను, వాటి వివరాలను ప్రకటించారు. ఓటర్ల జాబితాను రాజకీయ పార్టీలకు అందుబాటులో ఉంచారు.

మరో రెండు ఎస్టీపీలను పరిశీలించిన ఎండీ దానకిశోర్



నవతెలంగాణ - సిటీబ్యూరో

మురుగు నీటి శుద్ధి కేంద్రాలను జలమండలి ఎండీ దానకిశోర్ తనిఖీలు చేపడుతున్నారు. గత నెలలో పలు మార్లు వాటిని పరిశీలించిన ఆయన ఈ నెలలో కూడా వాటిని కొనసాగిస్తున్నారు. బుధవారం కూడా ఫతే నగర్, ఖాజాకుంట ఎస్టీపీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్టీపీల నిర్మాణం చివరి దశకు చేరి తుది మెరుగులు దిద్దుకుంటున్నందున అన్ని పనులూ త్వరితగతిన చేపట్టాలన్నారు. యంత్రాల బిగింపు పనుల్లో వేగం పెంచాలని సూచించారు. మిగిలిన అంతర్గత రహదారుల నిర్మాణం, గార్డెనింగ్, పెయింటింగ్ పనులూ పూర్తి చేయాలని ఆదేశించారు. పని ప్రదేశాల్లో కార్మికులందరూ భద్రతా చర్యలు తప్పకుండా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈడీ డా.ఎం. సత్యనారాయణ, ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ బాబు, ఎస్టీపీ సీజీఎంలు రఘు, పద్మజ, జీఎంలు, ఇతర అధికారులు సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

మలక్‌పేట్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా



ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల

నవతెలంగాణ - సంతోష్ నగర్

మలక్‌పేట్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల అన్నారు. అక్బర్ బాగ్ డివిజన్ జీహెచ్ఎంసీ పట్టణ ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ, సీసీ రోడ్లు, డ్రైనేజీ, వాటర్ పైపులైన్, విద్యుత్ ట్రాన్సూరం పలు అభివృద్ధి పనులు, పార్కులో ఓపెన్ జిమ్‌లకు బుధవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత జీహెచ్ఎంసీ అధికారులదే అని అన్నారు. అనంతరం జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి కాలనీ పరిశ్రమల ప్రాంతాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పలు జీహెచ్ఎంసీ అధికారులు, సిబ్బంది, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధి వైపు అడుగులెయ్యాలి : చిలుక ఉపేందర్ రెడ్డి



నవతెలంగాణ- చైతన్యపురి

స్వయం ఉపాధి వైపు అడుగులు వేసినప్పుడే భవిష్యత్ బంగారు మయంగా ఉంటుందని రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం ఆర్కే డివిజన్‌లో టెలిఫోన్ కాలనీ క్రాస్ రోడ్డులో అర్బన్ స్నిపర్ ఎయిర్ గన్ గేమ్ జోన్‌ను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ సొంత కాళ్ళ పై నిలబడి.. కొద్ది మందికైనా ఉపాధి కల్పించే విధంగా ఎదగాలని ఆకాంక్షించారు. చిన్నారులు, యువత ఎయిర్ గన్ గేమును ఎంతో ఆస్వాదిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో యజమాని పరమేశ్వరీ, వంగాల శ్రీకాంత్ రెడ్డి, రఘు, నగేష్, విప్లవ్ తదితరులు పాల్గొన్నారు.

టికెట్లు కేటాయించకపోతే ఉద్యమమే



- తెలంగాణ గాడ్గే రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు బ్రహ్మయ్య

నవతెలంగాణ- నాగోల్

రజక మహిళలకు టికెట్లు కేటాయించకపోతే ఉద్యమం చేస్తామని తెలంగాణ గాడ్గే రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు బ్రహ్మయ్య హెచ్చరించారు. ఈ మేరకు బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు రజకులపై దృష్టిసారించాలన్నారు. రజక మహిళలు చట్టసభల్లో వెళ్లేందుకు రాబోయే ఎన్నికలలో టికెట్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. 75 ఏండ్లుగా రజకుల పట్ల అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు సవతి ప్రేమను చూపాయని..దీంతో రజక సామాజిక వర్గానికి చెందిన వారు రాజకీయంగా ముందుకు వెళ్లలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని రంగాలలో మహిళలు స్వశక్తితో రాణిస్తున్నా రాజకీయాలలో ఎదగకుండా చూస్తున్నారని అన్నారు. అనంతరం రజక మహిళా విభాగం గ్రేటర్ ప్రధాన కార్యదర్శిగా పెదవురే కవిత, సంయుక్త కార్యదర్శి నియోజకవర్గం అధ్యక్షురాలుగా కే. లత, ఎల్బీనగర్ ఉపాధ్యక్షురాలుగా ఎన్. సరిత, ఉప్పల్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి బి.భాగ్య, ఉపాధ్యక్షులుగా సుజాతలను నియమించారు. తర్వాత వారికి బ్రహ్మయ్య నియామక పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ నాగిల్ల యాదగిరి, గ్రేటర్ ప్రధాన కార్యదర్శి పగిల్ల వెంకటేష్, గీత, రేణుక తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు తవ్వి వదిలేస్తున్నారు.. : సామ రంగా రెడ్డి



నవతెలంగాణ - ఎల్బీనగర్

ఎల్బీనగర్ ఓల్డ్ విలేజ్‌లోని ఆర్టీసీ కాలనీ మెయిన్ రోడ్డులో మూడు నెలల కిందట రోడ్డు మరమ్మతుల కోసం కాంట్రాక్టర్లు రోడ్డు తవ్వి కంకర పోసి వదిలేశారు. ఈ విషయం తెలుసుకున్న రంగారెడ్డి జిల్లా బీజేపీ అర్బన్ అధ్యక్షులు సామ రంగారెడ్డి బుధవారం స్థానికులతో కలిసి ఆ రోడ్డును సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మేము చెప్పినట్టుగానే నిధులు లేకుండా శిలాఫలకాలు వేసి పనులను ప్రారంభించి.. మధ్యలోనే వదిలేస్తున్నారని ఆరోపించారు. జీహెచ్ఎంసీ కాంట్రాక్టర్లకు రూ.1000 కోట్ల బకాయిలే చెల్లించడం లేద న్నారు. ఎన్నికల కోసం శిలాఫలకాలు వేసి ప్రారం భోత్సవాలు చేస్తున్నారన్నారని విమర్శించారు. ఒక ఫ్లైఓవర్ల తోనే అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఆర్. కృష్ణయ్య ఎమ్మెల్యేగా ఉన్న సందర్భం లోనే ఫ్లైఓవర్లు సాంక్షన్ అయ్యాయని, అది తెలియక మేమే తీసుకొచ్చామని గొప్పలు చెప్పుకుంటున్నారన్నారని అన్నారు. రూ.1000 కోట్ల బిల్లులు రాక కాంట్రాక్టర్లు సమ్మె బాట పడితే..కాంట్రాక్టర్లు పని చేయడం లేదని నింద మోపి తప్పించుకుంటున్నారని విమర్శించారు. ఇంకా కాలనీలో డ్రైనేజీలు పొంగి పొర్లుతున్నా జీహెచ్ఎంసీ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఈ రోడ్డు గుండా ప్రయాణం చేస్తున్న స్కూల్ విద్యార్థులు ఈ 3 నెలల సమయంలో ఎన్నోసార్లు ప్రమాదాలకు గురయ్యారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పనులు మొదలు పెట్టకపోతే జీహెచ్ఎంసీ ఆవరణలో వంటావార్పు చేసి, జీహెచ్ఎంసీ కార్యాలయాన్ని దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విజయ్ భాస్కర్, పల్లె గణేష్ గౌడ్, కిరణ్, జగదీష్ , రమేష్ గుప్తా, వెంకటేష్ గుప్తా పాల్గొన్నారు.

బడంగ్‌పేట్‌లో డిజిటల్ సర్వే ప్రారంభం



నవతెలంగాణ - బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో దావూద్ ఖాన్ సర్వే 2.లో డీ.జీ.పీ.ఎస్.డిజిటల్ సర్వే ప్రారంభమైనట్లు ఏ.డి.కార్యాలయం ఇన్‌స్పెక్టర్ బలిరాం తెలిపారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ హరీష్, కందుకూరు ఆర్.డీ.ఓ.సూరజ్ కుమార్ ఆదేశం మేరకు సర్వే ప్రారంభమైనట్లు తెలిపారు. బడంగ్ పేట్ లోని సర్వే నెంబర్.2లోని 40.16గుంటల భూమిని పూర్తి స్థాయిలో సర్వే నిర్వహించి..నివేదికను జిల్లా అధికారులకు సమర్పించనున్నట్లు తెలిపారు. ఆయన వెంట బాలాపూర్ మండల సర్వేయర్ శ్రీనివాస్ తదతరులు ఉన్నారు.

‘ఆటో వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి’



నవతెలంగాణ - చైతన్యపురి

సరూర్ నగర్ రైతు బజార్ ముందు రిలయన్స్ పెట్రోల్ బంక్ నుండి పారమిత చిల్డ్రన్స్ హాస్పిటల్ వరకు నేషనల్ హైవేపై ఆటోలో కూరగాయలు తీసుకువచ్చి అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకోవాలని సరూర్నగర్ రైతు బజార్లో కూరగాయలు విక్రయించే రైతులు కోరారు. ఈ మేరకు వారు బుధవారం ఎస్టేట్ అధికారిని స్రవంతి రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ సరూర్నగర్ రైతు బజార్ ప్రారంభమైనప్పటి నుండి ఇబ్రహీంపట్నం, యాచారం, ఆరుట్ల, జాపాల, చౌదర్పల్లి తదితర గ్రామాల 40-50 కిలోమీటర్ల దూరం నుండి కూరగాయలు తీసుకువచ్చి అమ్ముకొని జీవనం కొనసాగిస్తున్నామన్నారు. రైతు బజార్ పరిధిలో రెండు మూడు కిలోమీటర్ల దూరం వరకు ఎలాంటి కూరగాయల అమ్మకూడదని ఉందని అన్నారు. రోడ్డుపై ఆటోలో కూరగాయలు విక్రయించడం వలన రైతు బజార్లో అమ్మకాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. తెచ్చిన కూరగాయలు అమ్ముడుపోక సాయంత్రం సమయంలో పారబోసి ఇంటికి పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. సాయంత్రం సమయంలో రోడ్డుపై ఆటోల విక్రయించడం వలన పెద్ద ఎత్తున ట్రాఫిక్ జామ్ అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు తిరుమలమ్మ, లక్ష్మమ్మ, సుగుణ, కొమరమ్మ బోగరమ్మ ధనరాజ్ అంజయ్య, శ్రీశైలం, స్వామి గౌడ్, ప్రసాద్, లక్ష్మీనారాయణ, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మెన్, సభ్యుల ప్రమాణ స్వీకారం





నవతెలంగాణ- సంతోష్ నగర్

తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ అనంతయ్య, సభ్యులు నేనావత్ రాంబాబు బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా పలు పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, తెలంగాణ రాష్ట్ర అంతర్జాతీయ హైదరాబాద్ మలక్ పేట్ డివిజన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అంగోత్ అనితా నాయక్ నూతన చైర్మన్, సభ్యులకు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు యాదగిరి, శ్రావణ్ పాల్గొన్నారు.

ఇంద్రారెడ్డి సేవలు చిరస్మరణీయం

నవతెలంగాణ - బడంగ్ పేట్

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ హోం మంత్రి స్వర్గీయ పట్లోళ్ల ఇంద్రారెడ్డి సేవలు చిరస్మరణీయం అని జల్‌పల్లి మాజీ ఎంపీటీసీ దూడల శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ యూత్ వింగ్ అధ్యక్షులు యంజాల అర్జున్‌లు అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లి మున్సిపల్ పరిధిలోని సబితా ఇంద్రారెడ్డి కాలనీలో పట్లోళ్ళ ఇంద్రారెడ్డి జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సబితా ఇంద్రారెడ్డి కాలనీ ప్రెసిడెంట్ చంద్రం చారి, వెంకటేష్ నాయక్, బెలగాం సిద్ధు, వీరేశం గుప్తా, విష్ణు వర్ధన్ రెడ్డి, రత్నం, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



నేడు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

నవతెలంగాణ - అబ్దుల్లాపూర్‌మెట్

పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీలోని వివిధ వార్డుల్లో పలు అభివృద్ధి పను లకు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి గురువారం శంకుస్థాపనలు చేయనున్నట్లు బుధవారం మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. రూ.15.52 కోట్ల నిధులతో చేపట్టిన సీసీ రోడ్లు, భూగర్భ డ్రయినేజీ, కమ్యూనిటీ హాల్ భవనాలు, మంచి నీటి ఓవర్ హెడ్ ట్యాంక్ లు, గ్రేవ్ యార్డ్స్, బీటీ రోడ్లు మొదలగు అభివృద్ధి పనులను ప్రారంభించనున్నట్లు వివరించారు. మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్, కౌన్సిలర్లు హాజరుకావాలని కోరారు.

చీరలు పంపిణీ చేసిన స్పీకర్



నవతెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్‌లో డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు బుధవారం బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. సికింద్రాబాద్ పరిధిలోని అడ్డగుట్ట, తార్నాక, మెట్టుగూడ, సితాఫలమండీ, బౌద్ధనగర్ డివిజన్లలో కలిపి 17 కేంద్రాల ద్వారా 65,972 మందికి బతుకమ్మచీరలను పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు జరిగాయి. దసరా పండుగ వరకు అర్హులైన వారందరికే ఈ చీరల పంపిణీకి చర్యలు తీసుకోవాలని డిప్యూటీ స్పీకర్ ఈ సందర్భంగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.అన్ని మతాల పండుగలను ఘనంగా నిర్వహించుకొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం తన తోడ్పాటును అందిస్తోందన్నారు. కార్పొరేటర్ లు సామల హేమ, రాసురి సునీత, బీఆర్ఎస్ నేతలు కిషోర్ కుమార్, రామేశ్వర్ గౌడ్, అధికారులు శ్రీనివాస్ రెడ్డి, శ్రీనాద్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించిన ఇంద్రారెడ్డి



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా యూనివర్సిటీలో ఓయూ విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో మహనీయుల జయంతి ఉత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా పటోళ్ల ఇంద్రారెడ్డి జయంతిని ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమం ఓయూ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం శ్రీరామ్ చేతుల మీదుగా జరగగా ఓయూ పీహెచ్డీ విద్యార్థులు రామ నర్సింహగౌడ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ఓయూ జేఏసీ కార్యదర్శి నేతాజీ , టీఎస్ఎస్ఓ రాష్ట్ర కార్యదర్శి మీసాల వంశీ, సెక్రటరీ రేవంత్, ఓయూ జేఏసీ సీనియర్ నేత ప్రసాద్, ఓయూ జేఏసీ హాస్టల్ ఇన్‌చార్జ్ ఉదయ్ మంజునాథ,కోనేష్ , పాల్గొన్నారు.

హైదరాబాద్ జిల్లా ఓటర్ల జాబితా విడుదల



ఫైల్ ఫోటో

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎప్పటికప్పుడు నగర జనాభా, ఓటర్ల సంఖ్యలో పురోగతి కనిపిస్తోంది. తాజా ఓటర్ల జాబితానే ఇందుకు నిదర్శనంగా నిలుస్తోంది. బుధవారం హైదరాబాద్ జిల్లా ఓటర్ల తుది జాబితాను ఎన్నికల సంఘం విడుదల చేసింది. ఈ జాబితాల్లో అత్యధిక సంఖ్యలో పురుష ఓటర్లున్నారు. నగరంలోని 15 అసెంబ్లీ నియోజక వర్గాల్లో 3986 పోలింగ్ కేంద్రాలను గుర్తించారు. 44,42,458 లక్షల మంది ఓటర్లు ఉన్నట్టు తెలిపారు. పురుష ఓటర్లు 22,79,581 ఉండగా మహిళా ఓటర్లు 21,62,577, ట్రాన్స్‌జెండర్ ఓటర్లు 300 ఉన్నట్టు ప్రకటించారు.

హైదరాబాద్ జిల్లాలో ఎక్కువ మంది ఓటర్లుగావున్న నియోజకవర్గాల్లో నాంపల్లిలో అత్యధికంగా 3,75,430 లక్షలుకాగా రెండో స్థానంలో ముషీరాబాద్ నియోజక వర్గం నిలిచింది. ఇక్కడ 3,53,833 లక్షల ఓటర్లున్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో 3,47,625లుకాగా, అంబర్‌పేట్ నియోజక వర్గంలో 3,28,293, ఐదో స్థానంలో బహద్దూర్‌పురా నియోజక వర్గంలో నిలిచింది. ఈ నియోజక వర్గంలో 3,21, 159 ఓటర్లున్నారు. అత్యల్పంగా గోషామహాల్ నియోజకవర్గంలో 2,24,065 లక్షల మంది ఓటర్లున్నారు. నాంపల్లి, ముషీరాబాద్, సికింద్రాబాద్ నియోజక వర్గాలు అగ్రస్థానంలో ఉన్నాయి. తుది జాబితాల్లో పేర్లు పరిశీలించుకోవాలని, పది రోజుల్లోగా మార్పులు చేర్పులకు దరఖాస్తు చేసుకోవచ్చని ఎన్నికల కమిషనర్ తెలిపారు.

పలు డివిజన్‌లలో బతుకమ్మ చీరల పంపిణీ



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

మహిళా సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని చింతల్ డివిజన్ కార్పొరేటర్ రషీదా మొహమ్మద్ రఫీ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అందజేస్తున్న బతుకమ్మ పండుగ కానుక చీరలను చింతల్ డివిజన్ పరిధి భగత్ సింగ్ నగర్‌లోని మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్‌లో మహిళలకు ఆమె బుధవారం నాడు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మెన్ లక్ష్మా రెడ్డి, సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీనాథ్, సీనియర్ నాయకులు గుజ్జుల శ్రీనివాస్ రెడ్డి, సాంబయ్య, బీఆర్ఎస్ పార్టీ బస్తీ అధ్యక్షులు సామ్రాట్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



బతుకమ్మ చీరలను పంపిణీ చేసిన కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ..
నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



బతుకమ్మ చీరలను పంపిణీ చేసిన కార్పొరేటర్ కొలుకుల జగన్ ..
నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



బతుకమ్మ చీరలను పంపిణీ చేసిన గ్రేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యులు, స్థానిక కార్పొరేటర్ రావుల శేషగిరి...
నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



బతుకమ్మ చీరలు పంపిణీ చేసిన కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్...
నవతెలంగాణ-మల్కాజిగిరి



బతుకమ్మ చీరలు పంపిణీ చేసిన కార్పొరేటర్ కొత్తపల్లి మీనా...
నవతెలంగాణ-నేరేడ్‌మెట్



బతుకమ్మ చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కేపీ వివేకనంద్....
నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



బతుకమ్మ చీరలను పంపిణీ చేసిన దుండిగల్ మున్సిపాల్టీ చైర్ పర్సన్ శ్రీమతి సుంకరి కృష్ణవేణి కృష్ణ..
నవతెలంగాణ-దుండిగల్

సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆల్విన్ కాలని డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని, యాభై లక్షల రూపాయల నిధులతో రాజీవ్ గాంధీ నగర్‌లోని నిర్మాణ దశలో ఉన్న, మొగులమ్మ కాలనీలో నిర్మాణ పనులు పూర్తయిన సీసీ రోడ్డును డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా, సీసీ రోడ్డు నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును ప్రణాళికా పద్ధతిలో లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా, ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పెండింగ్ వర్క్స్ లేకుండా పనులన్నీ పూర్తి చేసి డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, ప్రధానకార్యదర్శి గుడ్ల శ్రీనివాస్, యాదగిరి, ఇంతియాజ్, శశి, వెంకటేష్, మహేష్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

డివిజన్ పరిధిలో సమస్యలకు త్వరలో శాశ్వత పరిష్కారం: కార్పొరేటర్



నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ పరధిలోని శివాలయం పక్క వీధిలో స్థానిక కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, జలమండలి మేనేజర్ అనిల్, జీహెచ్ఎంసీ ఏఈ పవన్‌తో కలసి సమస్యలపై పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 9 సంవత్సరాలలో ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు తెలుపుతూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుంటూ అధికారుల సమక్షంలో అక్కడికక్కడే పరిష్కారం చేస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రం సీఎం కెసీఆర్, మంత్రి కేటీర్ నేతృత్వంలో స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహాయ సహకారాలతో అభివృద్ధే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతుందన్నారు. పాదయాత్రలో భాగంగా స్థానికులు డ్రయినేజీ, సీసీ రోడ్డు కొరకు అభ్యర్థించగా త్వరలో సంబంధిత అధికారులతో చర్చించి పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూకట్‌పల్లి నియోజకవర్గంలో రూ.500 కోట్లతో నాలాలు, డ్రయినేజీ వ్యవస్థను పూర్తి చేశామని అందువల్ల నియోజ కవర్గంలోని 50శాతం లోతట్టు ప్రాంతాలలో ఉన్న కాలనీలో నీళ్ల ఉండకుండా రిటర్నింగ్ వాల్ సైతం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ఉదయం పూట విద్యార్థులకు, రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 6 వ తేదీ నుండి ముఖ్యమంత్రి ప్రారంభించబోయే అల్పాహారం కార్యక్రమ ఏర్పాట్లకు సంబంధించిన సౌకర్యాలను, కూకట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు నరేందర్ రెడ్డితో కలిసి, కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ మమత, కూకట్‌పల్లి ఉప కమిషనర్, మండల విద్యాధికారి ఆంజనేయులు, ఏఎంఓ హెచ్ మమత, ఇతర అధికారులు పరిశీలించారు. అల్పాహారంలో బాగంగా ఇడ్లీ,ఉప్మా పూరి వంటి అల్పాహార పదార్థాలను ఇవ్వనున్నారని తెలిపారు.

నవతెలంగాణ-కూకట్‌పల్లి



మేయర్‌కు క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు వినతి



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డిని సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డిని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ యునైటెడ్ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కలిశారు. ఈ సందర్భంగా క్రిస్టియన్ మైనారిటీ వారికి సమాధుల కొరకు స్థలం కేటాయించగలరని, అదే విధంగా కమ్యూనిటీ హాల్ నిర్మాణ ఏర్పాటుకు కృషి చేయగలరని, కార్పొరేషన్ పరిధిలో గల చర్చ్‌ల పలు సమస్యల పరిష్కారానికి కృషి చేయగలరని కోరారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి ఎల్లపుడూ కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 17వ డివిజన్ కార్పొరేటర్ ఆగం రాజు ముదిరాజ్, యూసీడబ్ల్యూ ఏ ప్రెసిడెంట్ జాషువా పుచ్చకాయల, ఎన్ఎంసీ క్రిస్టియన్ మైనారిటీ ప్రెసిడెంట్ రవి కుమార్, ఎన్‌పీపీఎఫ్, ప్రెసిడెంట్ జ్యోతి బాబు టీపీ పీఎఫ్, జెనరల్ సెక్రెటరీ సమ్యూల్, ప్రగతి నగర్ పాస్టర్స్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

మంత్రి మల్లారెడ్డికి వినతి పత్రం అందజేసిన ఈ గ్రామ పంచాయతీ టెక్నికల్ ఉద్యోగులు



నవతెలంగాణ-మేడ్చల్

గ్రామపంచాయతీలలో టెక్నికల్ ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తూ ప్రభుత్వ సేవలను ఎప్పటికప్పుడు సాంకేతిక సమాచారం ద్వారా కంప్యూటర్‌లో భద్రపరుస్తూ సేవలందిస్తున్న ఈ గ్రామ పంచాయతీ ఉద్యోగులకు పే స్కేలు, ఉద్యోగ భద్రత, ఆరోగ్య భీమా, ఆరోగ్య భద్రత కల్పించాలని కోరుతూ బుధవారం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి, ఎంపీపీ రజిత రాజమల్లారెడ్డి, జెడ్పీటీసీ శైలజ,ఎంపీడీవో పద్మావతి,జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు విజయానందారెడ్డిలకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే స్పందించి తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు.కార్యక్రమంలో ఉద్యోగులు నాగరాజు, దారద, రాము,రేణుక, పారిజాతం, మంజుల, అరుణ, సునీత,అపర్ణ పాల్గొన్నారు.



కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో వేర్వేరు సంఘటనలో నలుగురు మృతి




నవతెలంగాణ-కాప్రా

ప్రమాదవశాత్తు ఒకరు మృతి చెందగా, కుటుంబ కలహాలు, ప్రేమ విఫలమై, అప్పుల బాధ తదితర కారణాలతో ముగ్గురు ఆత్మహత్య చేసుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. హెచ్ బీ కాలనీ వెంకటేశ్వర నగర్‌కు చెందిన శాంతం భాగ్యమ్మ(48) ఇంట్లో ఒంటరిగా ఉంటుంది. ఈ నెల 19న ఉదయం గ్యాస్ స్టవ్‌పై వంట చేస్తుండగా గ్యాస్ లీకాయ్ చీరకు మంటలు అంటుకుని తీవ్రంగా కాలింది. ఆమె అరుపులు విన్న స్థానికులు బాధితురాలి వెంటనే చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందింది. కృష్ణానగర్‌కు చెందిన డి. హైమ గంగా భవాని(21) గృహిణి భర్త శ్రీకాంత్ ప్రయివేట్ ఉద్యోగి. వీరి స్వగ్రామం వెస్ట్ గోదావరి జిల్లా, మూడు సంవత్సరాల క్రితం వీరికి వివాహం జరిగింది. 2 సంవత్సరాల వయస్సు కలిగిన పాప ఉంది. భార్య, భర్తల విభేదాల కారణంగా గంగా భవానీ రాత్రి భర్త నిద్రిస్తున్న సమయంలో సీలింగ్ ఫ్యాన్‌కు చీరతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఎల్‌ఐజీ కాలనీకి చెందిన కొండపర్తి పవన్ (21) హబ్సిగూడలోని ఓ ప్రయివేటు కళాశాలలో డిగ్రీ ఫైనల్ చదువుతున్నాడు. ప్రేమ విఫల కారణంగా మనస్థాపానికి గురై ఇంట్లో తన బెడ్ రూంలో ఫ్యాన్‌కు చీరతో ఉరేసుకుని రాత్రి ఆత్మహత్య చేసుకున్నాడు. ఝూర్ఖాండ్ రాష్ట్రానికి చెందిన సీఐఎస్ఎఫ్ జవాన్ దినేష్ దాస్ (36) 2 సంవత్సరాల క్రితం బదిలీపై ఎన్ఎఫ్‌సీకి వచ్చారు. భార్యతో కలిసి స్థానిక క్వార్టర్లో నివాసం ఉంటున్నాడు. అప్పులబాధతో ఫ్యాన్‌కు ఉరేసుకునిఆత్మహత్య చేసుకున్నాడు.




పలు చోట్ల బతుకమ్మ చీరలు పంపిణీ


కాప్రాలో చీరలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి

నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ వార్డు కార్యాలయంతో పాటు పలు సెంటర్లలో ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదా యాలు, జీవన విధానానికి అద్దం పట్టే పండుగ బతుకమ్మ అని పేర్కొన్నారు. కేసీఆర్ పేదింటి మహిళలకు పెద్దన్నగా చీరలను పంపిణీ చేస్తున్నాడని పేర్కొన్నా రు. కార్యక్రమంలో కాప్రా డీసీ ముకుందారెడ్డి, వార్డు కార్యాలయ అధికారి షానవాజ్, ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీనివాస్, సీవో స్వామి, ఏఈ స్రవంతి, వర్క్ ఇన్‌స్పెక్టర్ చారి, పలు కాలనీల నాయకులు సాయికుమార్, జైపాల్, రాకేష్, రాజు, మౌలా, శేఖర్ గౌడ్, దండెం నరేందర్ ఉన్నారు.


బోడుప్పల్‌లో చీరలను పంపిణీ చేస్తున్న మేయర్ సామల బుచ్చిరెడ్డి

తెలంగాణ ఆడబిడ్డలకు పసుపు, కుంకుమ కింద సర్కారు సారెగా ప్రతి ఏడాది బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తూ ప్రభుత్వం మహిళలను గౌరవిస్తుందని చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ అన్నారు. బుధవారం కుషాయిగూడ సరస్వతీ శిశు మందిర్ స్కూల్ ఆవరణలో మహిళలకు చీరలను అందజేశారు. కార్యక్రమంలో ఏఈ స్వరూప, వార్డు ఆఫీసర్ సుధాకర్ రావు, సివో గోపాల్‌రెడ్డి, ఝూన్సీ, హేమలత, ప్రేమ, శ్రీలత, స్వప్న, నాయకులు నాగిళ్ల బాల్ రెడ్డి, ప్రభుగౌడ్, రాజు గౌడ్, ధనుంజయగౌడ్, వెంకట్ రెడ్డి, నర్సింహ, ముత్యాలు, నజీర్, శ్యామ్, ఎల్లయ్య, పుష్పలత, సత్తెమ్మ, లలిత తదితరులు పాల్గొన్నారు.



కేసీఆర్ మహిళ పక్షపాతి : మేయర్ బుచ్చిరెడ్డి

నవతెలంగాణ -బోడుప్పల్

సీఎం కేసీఆర్ మహిళా సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తూ మహిళల పక్షపాతిగా నిలిచారని బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి అన్నారు. బుధవారం బోడుప్పల్ లోని బొమ్మకు బాలయ్య గార్డెన్‌లో బతుకమ్మ చీరల పంపిణీ, యువకులకు స్పోర్ట్స్ కిట్ పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని చెప్పారు. మరోసారి కేసీఆర్ సర్కారు కొలువుదీరుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కమిషనర్ వేణుగోపాల్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీరవి గౌడ్, కార్పొరేటర్లు జంగయ్య యాదవ్, చందర్‌గౌడ్, పద్మారెడ్డి, లత, వెంకట్‌గౌడ్,లావణ్య శేఖర్‌రెడ్డి, సుగుణ బాలయ్య, శ్రీవిద్యా చక్రపాణి గౌడ్, హేమలత జంగారెడ్డి, శోభారాణి వెంకటేష గుప్తా, పద్మా రాములు పాల్గొన్నారు.

ఆసక్తి చూపని జనాలు..

బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఎన్నికల ప్రచారానికి వేదికగా వాడు కోవాలని చూసిన అధికార పార్టీకి నిరాశే ఎదురైంది. బతుకమ్మ చీరలు, స్పోర్ట్స్‌కిట్ పంపిణీకి ప్రజల నుంచి ఆశించిన స్థాయిలో మద్దతు రాలేదు. కుర్చిలన్నీ ఖాళీగా కనిపించడంతో మున్సిపల్ సిబ్బందిని కూర్చీలలో కుర్చోపెట్టారు.

స్థానికులకు 'డబుల్' ఇండ్లు ఇవ్వాలని ధర్నా



నవతెలంగాణ-కాప్రా

మీర్పేట్ హెచ్ బీ కాలనీ 4వ డివిజన్ చైతన్య నగర్ కాలనీలోని వడ్డెర కులస్తులు డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వాలని ధర్నా చేశారు. చైతన్య నగర్ కాలనీలో 250 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. ఇందులో కనీసం 40 మంది కుటుంబాలు ఇల్లు లేని వారు ఉన్నారు. గతంలో డబల్ బెడ్ రూం ఇండ్లు నిర్మిస్తున్నప్పుడు తమ దగ్గర ఉన్న పట్టాలు తీసుకొని మీకు ఖచ్చితంగా ఒక బ్లాక్ కేటాయిస్తామని హామీ ఇచ్చారని స్థానికులు తెలిపారు. తీరా చూస్తే ఇందులో తమకు ఇండ్లు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 40 కుంటుబాలు కిరాయి ఇండ్లలో జీవన సాగిస్తున్నారు. భర్తలు లేని స్త్రీలు ఎక్కువగా ఉన్నామని, ఇండ్లలో పాచి పని చేస్తూ జీవిసుతన్నామని తెలిపారు. కిరాయి ఇండ్ల లో ఉంటూ కిరాయిలు కట్టలేని పరిస్థితి లో ఉన్నామని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఆలోచించి ఒక బ్లాకులో 40 కుటుంబాలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేదంటే ఇక్కడే తమ పిల్లలతో ఇండ్లు కేటాయించే వరకూ నిరసన చేస్తామని తేల్చి చెప్పారు. కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం వడ్డెర సంఘం అధ్యక్షులు ఆలకుంట శ్రీను, చైతన్యనగర్ వడ్డెర కుల సభ్యులు పిల్లలతో కలిసి ధర్నా చేశారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నవతెలంగాణ-శామీర్‌పేట

బొలెరో వాహనం ద్విచక్రవాహనాన్ని ఢీ కొట్టడంతో వ్యక్తి మృతి చెందిన ఘటన శామీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని పోతాయిపల్లిలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తూంకుంట మున్సిపాలిటీ, మందాయిపల్లి గ్రామానికి చెందిన తాడెం ఆంజనేయులు (40) ఆటో డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నారు. బుధవారం మధ్యాహ్నం యాక్టివా (బైక్ నెంబరు TS08JG536పై, తూంకుంట నుంచి పోతాయిపల్లి వైపు వెళ్తుతుండగా మార్గ మధ్యలో పోతాయిపల్లి చెరువు కట్ట దగ్గర ఎదురుగా అతివేగంగా వస్తున్న బోలెరో వాహనం (నెంబరు TS10CATR0227 ఢీ కొట్టడంతో తల పగిలి అక్కడికక్కడే మృతి చెందారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్ కి తరలిం చారు. బొలెరో వాహనాన్ని అజాగ్రత్తగా నడిపి ప్రమాదానికి కారణమైన ఎం. ప్రదీప్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.





గ్రూప్ 2 పరీక్షలు ఆపాలి

నవతెలంగాణ -సుల్తాన్ బజార్

గ్రూప్-2 పరీక్షను ఆపాలని ఓయూ విద్యార్థి జేఏసీ నేత క్రాంతి అన్నారు. . బోర్డు ప్రక్షాళన తరువాతనే గ్రూప్-2 పరీక్షను నిర్వహించాలని ఈ రోజు గ్రూప్-2 అభ్యర్థులు టీఎస్ పీఎస్ సీ సెక్రటరీ అనితారామచంద్రన్ ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రూప్-1 లో అవకతవకలు జరిగాయని కోర్టుకు వెళ్తే గ్రూప్1 పరీక్షను మళ్ళీ నిర్వహించాలని కోర్టు చెప్పిందన్నారు. అదే విధంగా బోర్డు సభ్యుల అర్హత మీద కోర్టులో విచారణ జరుగుతున్నందున, టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీక్ ల మీద సిట్ విచారణ జరుగుతున్న క్రమంలో... ఇన్ని గందరగోళంల మధ్య మళ్ళీ గ్రూప్-2 పరీక్షను నిర్వహించొద్దన్నారు. బోర్డు ప్రక్షాళన తరువాతనే గ్రూప్-2 పరీక్షను నిర్వహించాలని కోరారు.

ఆడుకోవడానికి వెళ్లిన బాలుడి అదృశ్యం

నవతెలంగాణ - బాలానగర్



ఇంటి నుండి ఆడుకోడానికి బయటకు వచ్చిన బాలుడు అదృశ్యమై సంఘటన బాలా నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ కె. భాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం ఇందిరానగర్ లో ముద్దం శ్వేత, సంజీవ దంపతులు నివసిస్తున్నారు. వారు ఈ నెల 3న ఉదయం మూసాపేటలోని ఆస్పత్రికి వెళ్లి తిరిగి వచ్చి చూడగా వారి 6 ఏండ్ల కుమారుడు రోహిత్ ఇంటి బయట ఆడుకుంటూ కనపడకుం డా పోయాడు. చుట్టుపక్కల పరిసర ప్రాంతా లలో వెతికినా అతని ఆచూకీ లభించ లేదు. ఈ మేరకు బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



ఆశా వర్కర్ల నిరవధిక సమ్మెలో బిక్షాటన

నవతెలంగాణ - ధూల్ పేట్

ఆశా వర్కర్ల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడంతో అడుక్కునే పరిస్థితి ఏర్పడిందని సీఐటీయూ సౌత్ జిల్లా అధ్యక్షురాలు ఎం.మీనా, కార్యదర్శి ఎం శ్రవణ్ కుమార్ ఆన్నారు. ఆశా వర్కర్ల పదో రోజు నిరవధిక సమ్మెలో భాగంగా సీఐటీయూ హైదరాబాద్ సౌత్ జిల్లా ఆధ్వర్యం లో సౌత్ జిల్లా యూనియన్ కార్యాలయంలో సభ నిర్వహించి నూతన కమిటీని ఏర్పాటు చేశారు. అనంతరం ఆశాలు భిక్షాటన చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆశాలకు ఇస్తున్న పారితోషి కాలను రూ. 18 వేలకు పెంచి ఫిక్స్ వేతనం నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ఆశలకు పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం ఉద్యోగ భద్రత, హెల్త్ కార్డులు ఇవ్వాలన్నారు. ప్రజల ఆదరణ కూడా పొందేటందుకు షాప్ టు షాప్ చౌరస్తాల దగ్గర భారీగా ఆశలందరూ భిక్షాటన నిరసనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ కిషన్, జంగయ్య, విట్టల్, నాగేశ్వరరావు, కోటన్న, రామ్ కుమార్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

'యూనివర్సిటీ'ని ఆదరించండి



- సినీ నటుడు ఆర్.నారాయణ మూర్తి

నవతెలంగాణ-ఓయూ

తాను నిర్మాణం చేసి యూనివర్సిటీ సినిమాను తెలంగాణ విద్యార్థి లోకం విజయవంతం చేయాలని సినీ నటుడు ఆర్.నారాయణ మూర్తి ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థులను కోరారు. బుధవారం సాయంత్రం ఆయన తన సినిమా ప్రమోషన్ కార్యక్రమంలో భాగంగా ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థులు విద్యార్థి సంఘాల ప్రతినిధులతో సమావేశమయ్యారు. సమావేశానికి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఓయూ రీసెర్చ్ స్కాలర్ ఆర్ ఎల్ మూర్తి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పీపుల్స్ స్టార్ ఆర్ నారాయణ మూర్తి మాట్లాడుతూ యూనివర్సిటీ సమస్యలు విద్యారంగం లో దేశవ్యాప్తంగా ఎదుర్కొంటున్నా సమస్యలు, ఎదురవుతున్న అంశాలను ఇతివృత్తంగా సినిమా తీసినట్లు చెప్పారు. ఈ సినిమా యూనివర్సిటీ విద్యార్థులు తప్పకుండా చూడాలని కోరారు. దేశంలో రాష్ట్రంలో కార్పోరేట్ విద్యా విధానం, పేపర్ లీకేజీలు విద్యార్థులు పడుతున్న బాధలు అయిన వివరించారు. ఈ నెల 13న, విడుదల చేస్తున్నట్టు, ఈ నెల 9న, మధ్యాహ్నం మూడు గంటలకు ప్రసాదల్యాబ్‌లో విద్యార్థి సంఘాల కోసం ప్రత్యేకంగా ప్రీమియర్ షో ఏర్పాటు చేసినట్టు దానిని తిలకించండి అని సూచించారు. కార్యక్రమంలో ఓయూ వామపక్ష, ప్రజా సంఘాల విద్యార్థులు, ఓయూ లైబ్రరీ విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



నవతెలంగాణ - జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని పలు డివిజన్‌లలో రూ. 50 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న అభివద్ధి పనులను ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ప్రారంభించారు. ఎర్రగడ్డ డివిజన్‌లో మురుగునీటి పారుదల పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సంజీవ్, మహ్మద్ అజీమ్, శ్రీధర్ గౌడ్, మహ్మద్ ఖరీ, సయ్యద్ జమీల్ అహ్మద్, ఫరీద్ బేగ్, నజీర్ అహ్మద్, నర్సింగ్ రావు, ఏవీ రాజు, అజీజ్ భాయ్, మహిళా నాయకులు కళ్యాణి, జులేఖ, యాకమ్మ, సుజాత, బాలమణి, ఉష,మణి తదితరులున్నారు.

వెంగళ్ రావు నగర్ డివిజన్ లో.

ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ వెంగళ్ రావు నగర్ డివిజన్ లోని పలుచోట్ల అభివద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. జవహర్ నగర్ ప్రభుత్వ పాఠశాల పునరుద్ధరణ పనులు కోసం రూ.45 లక్షలు మంజూరు చేసి ప్రారంభోత్సవం చేసారు.మసీదు గడ్డ లో మురుగునీటి పైపు లైన్ కోసం రూ. 48 లక్షలు మంజూరు చేసి, సాయి దర్శిని టిఫిన్ సెంటర్, సూపర్ మార్కెట్ దగ్గర మురుగునీటి పైపులైన్ కోసం రూ.55 లక్షలు మంజూరు చేసి శంకుస్థాపన చేశారు. ఏ 54 ఏ 35 లైన్ లో కొత్త వాటర్ లైన్ కనెక్షన్ కోసం రూ. 36 లక్షలు, మధురా నగర్ హెచ్ బ్లాక్ లో మురుగునీటి పైపు లైన్ కోసం రూ.13 లక్షలు మంజూరు చేసి శంకుస్థాపన చేశారు. జవహర్ నగర్ లో బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. స్థానిక కార్పొరేటర్ దేదీప్యారావు, అంబటి రామకష్ణ, చిన్న రమేష్, డాక్టర్ అఫ్తాబ్, శ్యామ్ రావు, సురేష్, సత్యనారాయణ, జహంగీర్, శ్రీనివాస్ గౌడ్, సమద్ తదితరులు పాల్గొన్నారు.



సాహిత్య ప్రథమ లక్ష్యం ప్రజా క్షేమమే



నవతెలంగాణ-కల్చరల్

ఏ కాలం లో నైనా సాహిత్య ప్రథమ లక్ష్యము ప్రజా క్షేమమేనని వాల్మీకి రామాయణం, వ్యాస మహా భారతం నాటి కాలంలో ప్రజలకోసమే కాగా ఆధునిక కవిత్వం కూడా ప్రజా కవిత్వమే నని ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.వీ.రమణ అన్నారు. శ్రీ త్యాగరాయ గానసభ లోని కళా సుబ్బారావు కళా వేదిక పై సాహితీ జిగీష సాహిత్య సంస్థ నిర్వహణలో డాక్టర్ పులిగడ్డ విజయలక్ష్మి రచించిన స్వాతంత్ర్యోత్తర కాలమునందలి ప్రజా కవిత్వం పరిశోధన గ్రంధం ఆవిష్కరణ సభ జరిగింది. ముఖ్య అతిథిగా డాక్టర్ రమణ గ్రంధాన్ని ఆవిష్కరించి మాట్లాడారు.దేశ స్వాతంత్ర అనంతరం వివిధ వాదాలలో సాహిత్యం వెలువడుతుందని ప్రస్తుతం ఎవరైనా కవిత్వం రాయగల స్థాయి కి చేరిందన్నరు. కాళోజీ వాక్కే కవిత అయినదనీ దిక్కర కవిగా గుర్తింపు పొందిన ఆయన జయంతి ని రాష్ట్రం అధికారికంగా నిర్వహించటం వైచిత్రి అన్నారు. అధ్యక్షత వహించిన ప్రముఖ సాహితీవేత్త ఆచార్య కసిరెడ్డి వెంకట రెడ్డి మాట్లాడుతూ ఈ గ్రంథం పరిశోధకులకు కర దీపిక అన్నారు. డాక్టర్ ఎం.దత్తాత్రేయ శర్మ గ్రంథ పరిచయం చేశారు.ఈ సందర్భం గా సాహితీవేత్త ఆచార్య సుమతీ నరేంద్ర, అధ్యాత్మిక వేత్త ఏం.వెంకట రమణ శర్మ లను సంస్థ పక్షాన విజయ లక్ష్మి కుమార్తెలు డాక్టర్ లలితా వాణి,డాక్టర్ ఉమాశ శీ,ఉషా లక్ష్మి లు సత్కరించారు



నిరాడంబర దర్శకుడు రేలంగి నరసింహారావు

నవతెలంగాణ-కల్చరల్

కుటుంబ కథా చిత్రాలు దర్శకునిగా పేరు పొందిన రేలంగి నరసింహారావు అహంకారం లేని నిరాడంబర దర్శకుడని తెలంగాణ శాసనమండలి సభ్యుడు మధుసూదనాచారి ప్రశంసించారు శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై చంద్ర తెజాలయ మూజిక్ అకాడెమీ, శాంతా వసంత ట్రస్ట్ ఆధ్వర్యంలో అక్కినేని నాగేశ్వర రావు శత జయంతి పురస్కరించుకొని చంద్ర తేజ,రేవతి, కల్యాణి,పవన్, శ్రీదేవి లు అక్కినేని చిత్రాలలోని గీతాలు మధురంగా ఆలపించారు. కరీంనగర్ కి చెందిన గాయకులు భక్తి పాటలు ఆలపించారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మధుసూదనా చారి పాల్గొని రేలంగి నరసింహారావును సత్కరించి మాట్లాడారు. జంధ్యాల తరువాత హాస్య కథా చిత్రాలకు దర్శకత్వం వహించిన నరసింహా రావు అక్కినేని వంటి వారిచే అభినందనలు అందుకున్నారని తెలిపారు.చంద్ర తేజ గళం మాధుర్యం ఉంటుందన్నారు.వేదిక పై లంక లక్ష్మి నారాయణ, కళా రఫీ, కిన్నెర రఘురాం, సంస్కృతి అభిమాని రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు



గుర్రం జాషువా సాహిత్యం దళిత బలహీన వర్గాల ఆవేదన

నవతెలంగాణ-కల్చరల్

గుర్రం జాషువా సాహిత్యం దళిత బలహీన వర్గాల ఆవేదన అని ప్రముఖులు పేర్కొన్నారు. శ్రీ త్యాగరాయ గాన సభలోని లలిత కళా వేదిక పై జ్యోతి ఆర్ట్స్ ఫౌండేషన్ ఇందిర ఆర్ట్స్ ఫౌండేషన్, ఆలూరి కల్చరల్ అండ్ సోషల్ ఆర్గనైజేషన్ నిర్వహణలో గుర్రం జాషువా జాతీయ సాహితీ కళా సేవా ప్రతిభా పురస్కారాలు వివిధ రంగాల ప్రముఖులకు ప్రదానోత్సవ సభ జరిగింది. ముఖ్య అతిథిగా సీనియర్ జర్నలిస్ట్ శంకర నారాయణ మాట్లాడుతూ జాషువా ప్రతీ కావ్యం సులభ శైలిలో ఉండి చదివిస్తుందని వివరించారు. యువ కవులు ఆయన శైలిని అవగాహన చేసుకొని రచనలు చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర రచయితల సంఘం అధ్యక్షుడు డాక్టర్ నలేశ్వరం శంకరం మాట్లాడుతూ తెలుగు సాహిత్యం లో విశ్వనాథ సత్యనారాయణ సంప్రదాయ కవిత్వం రాస్తున్న సమయంలో జాషువా వాడుక భాషలో పద్య రచన సులభశైలిలో చేశారని వివరించారు. ఆలూరి విల్సన్ నిర్వహణలో జరిగిన కార్యక్రమానికి సరోజ స్వాగతం పలికారు. దేవసేన, అంజనీ కుమారి జ్యోతి, ఇందిర తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి తొలుత శ్రీనివాస్ నాయుడు,శర్మ తదితరులు సినీ గీతాలు ఆలపించారు



తలసానిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటాం

- ఆర్యవైశ్య సంఘాలు

నవతెలంగాణ-బేగంపేట్


రాబోయే ఎన్నికల్లో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను మరో మారు అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని వివిధ ఆర్యవైశ్య సంఘాల నాయకులు ప్రకటించారు. బుధవారం తాజ్‌మహల్ హెూటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయా సంఘాల నాయకులు నార్ల దీపక్, జగదీష్, శ్రీనివాస్, తమ్మి తమ్మి వెంకటేష్, శరత్, మాధవరావు, మానేపల్లి రామారావు తదితరులు మాట్లాడారు. అన్ని వైశ్య సంఘాలతో పాటు ప్రతి వైశ్యుడు కూడా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను మరో మారు గెలిపించుకోవాలనే దృఢ నిశ్చయంతో ఉన్నారని చెప్పారు. శ్రీనివాస్ యాదవ్ గెలుపు ఎప్పుడో నిర్ణయమైపోయిందని కానీ ఇప్పుడు అధిక మెజార్టీ సాధించాలనే దానిపైనే దృష్టి సారించినట్టు తెలిపారు. ఆర్యవైశ్యులకు మంత్రి ఎప్పుడు అన్ని విధాల అండదండలు ఇవ్వడంతో పాటు ఏ చిన్న సమస్య వచ్చినా తానున్నానని అండగా నిలబడ్డారని గుర్తు చేశారు. ఈ నెల 6వ తేదీన మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పుట్టిన రోజు సందర్భంగా నియోజకవర్గంలో అన్నదాన కార్యక్రమాలు రక్తదాన శిభిరాలు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, నాగరాజు, ప్రకాష్, పూర్ణచందర్, వెంకటేశ్వర్లు, అక్షయ రవీందర్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

బిజినెస్

ఐపీఓ నిధుల సమీకరణలో మందగమనం

ప్రథమార్థంలో 26% క్షీణత

- ఇష్యూకు వచ్చిన 31 కంపెనీలు..



ముంబయి : భారత్‌లో ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ) ద్వారా సమీకరించే నిధులు మందగించాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ కాలంలో 31 కంపెనీలు రూ.26,300 కోట్ల నిధులు సమీకరించాయి. 2022-23 ఇదే ప్రథమార్థం (హెచ్1)లో కేవలం 14 కంపెనీలు ఇష్యూకు రావడం ద్వారా రూ.35,456 కోట్ల కోట్ల నిధులను పొందాయి. 2022-23 హెచ్1లో లిస్టింగ్ తేది.. ముగింపు ధర ఆధారంగా సగటు లిస్టింగ్ లాభం 11.56 శాతంతో పోల్చితే గడిచిన హెచ్1లో 29.44 శాతానికి పెరగడం విశేషం. ప్రైమ్ డేటాబేస్ రిపోర్ట్ ప్రకారం.. గడిచిన ప్రథమార్థంలో ఐపిఒకు వచ్చిన భారత కంపెనీలు గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే నిధుల సమీకరణలో 26 శాతం పతనం చోటు చేసుకుంది. "గత ఆరు నెలల్లో బహుళ రంగాలకు చెందిన కంపెనీలు ఐపిఒ మార్కెట్‌కు వచ్చాయి. బ్యాంకింగ్, ఫైనాన్స్, బీమా (బీఎఫ్ఎస్ఐ) రంగానికి చెందిన కంపెనీలు కేవలం రూ. 1,525 కోట్ల నిధులను సమీకరించాయి. మొత్తం నిధుల్లో వీటి వాటా 6 శాతంగా ఉంది." అని ప్రైమ్ డేటాబేస్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రణవ్ హల్దియా పేర్కొన్నారు. బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ సంస్థలు గతేడాది ఇదే కాలంలో సేకరించిన నిధులలో 61 శాతం వాటాను కలిగి ఉన్నాయి.

మెటాలో మరోసారి కోతలు

- ఉద్యోగుల్లో ఆందోళన

వాషింగ్టన్ : టెక్ దిగ్గజం మెటాలో మరోమారు ఉద్యోగుల తొలగింపులు ఉండొచ్చని రిపోర్టులు వస్తోన్నాయి. ఆర్థిక మాంద్యం ప్రభావంతో ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టా మాతృసంస్థ అయినా మెటా ఖర్చు తగ్గింపులో భాగంగా ఉద్యోగులపై వేటు వేయనుందని సమాచారం. మంగళవారం జరిగిన సంస్థ అంతర్గత సమావేశాల్లో ఉద్యోగుల తొలగింపు అంశంపై చర్చకు వచ్చిందని రిపోర్టులు వస్తున్నాయి. మెటాకు చెందిన 'ఫాస్ట్' యూనిట్‌లోని 600 సిబ్బందిని ఇంటికి పంపించనున్నారని సమాచారం. ఈ విషయమై వారికి ఒక్కటి, రెండు రోజుల్లో సమాచారం అందించనున్నారని తెలుస్తోంది. ఈ ఏడాది ప్రారంభంలోనూ దాదాపు 10 వేల మంది ఉద్యోగులను ఇంటికి పంపనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఏప్రిల్‌లో నాలుగు వేల మందిని ఇంటికి పంపిన మెటా.. మిగిలిన 6వేల మంది ఉద్యోగులకు మే నెల చివర్లో ఉద్వాసన పలికింది. తాజాగా మరోమారు వేటుకు సిద్ధం కావడంతో టెక్ ఉద్యోగుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది.

డయాబెటిస్ రోగులకు లూపిన్ మద్దతు

ముంబయి : ప్రముఖ ఔషద ఉత్పత్తుల కంపెనీ లూపిన్ డయాబెటిస్ రోగులకు మద్దతును అందిస్తున్నట్లు తెలిపింది. పేషెంట్ సపోర్ట్ ప్రోగ్రాం 'హమ్‌రహి' పేరుతో మధుమేహం నిర్వహణలో నూతన శకానికి నాంది పలుకుతున్నట్లు పేర్కొంది. దేశంలో 7.7 కోట్ల మంది మధుమేహం భారిన పడ్డారని తెలిపింది. 2045 నాటికి ఇది 13.4 కోట్ల కేసులు నమోదవుతాయని అంచనా వేసింది. హమ్‌రహిలో ప్రోగ్రాంలో ఆరోగ్య సంరక్షణ నిపుణుల మార్గదర్శకత్వంలో వ్యక్తిగతీకరించిన (కస్టమైజ్డ్) డైట్ కౌన్సెలింగ్, మందుల సహాయం తదితర మద్దతును అందించనున్నట్లు పేర్కొంది. రోగులకు ఖచ్చితమైన ఇన్సులిన్ ఇంజెక్షన్, నైపుణ్యాలను అందించడం ద్వారా వారి రక్తంలో చక్కెర స్థాయిలను సమర్థవంతంగా నిర్వహించగలుగుతారని పేర్కొంది. ఇందుకోసం తమ టోల్‌ఫ్రీ నెంబర్, కస్టమర్ కేర్‌ను సంప్రదించవచ్చని లుపిన్ ప్రెసిడెంట్ ఇండియా రీజియన్ ఫార్ములేషన్స్ రాజీవ్ సిబల్ తెలిపారు.

7న మింత్రా బిగ్ ఫ్యాషన్ ఫెస్టివల్

న్యూఢిల్లీ : ఇ-కామర్స్ సంస్థ మింత్రా అక్టోబర్ 7 నుంచి బిగ్ ఫ్యాషన్ ఫెస్టివల్‌ను నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ తెలిపింది. నాల్గవ ఎడిషన్‌లో 6000 కన్నా ఎక్కువ బ్రాండ్‌లు 23 లక్షలకు పైగా ఉత్పత్తుల ఎంపికను అందిస్తున్నట్లు పేర్కొంది. ఈ దఫా పండగ కార్నివాల్ సమయంలో 80 లక్షల వినియోగదారులు కొనుగోళ్లు చేస్తారని అంచనా వేసింది. మెట్రోయేతర నగరాలలోని వినియోగదారుల కోసం పలు కీలక బ్రాండ్‌ల నుంచి 5 లక్షలకు పైగా కొత్త ఉత్పత్తులను జోడించినట్లు పేర్కొంది.

హైదరాబాద్‌లో ఆఫీసు స్పేస్‌కు డిమాండ్

నైట్ ఫ్రాంక్ రిపోర్ట్

హైదరాబాద్ : దేశంలోనే అత్యధిక కొత్తగా కట్టిన కార్యాలయాలను పూర్తి చేసిన నగరంగా హైదరాబాద్ నమోదయ్యిందని నైట్ ఫ్రాంక్ ఇండియా తెలిపింది. ప్రస్తుత ఏడాది సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికం (క్యూ3)లో నగరంలో 29 లక్షల చదరపు అడుగుల ఆఫీస్ స్పేస్ లావాదేవాలు జరిగాయని ఇండియా రియల్ ఎస్టేట్ క్యూ3-2023 రిపోర్ట్‌లో వెల్లడించింది. గడిచిన త్రైమాసికంలో 53 లక్షల ఆఫీసు స్పేస్ నిర్మాణం పూర్తయ్యిందని పేర్కొంది. దేశంలోని ఎనిమిది మార్కెట్‌లలో డెలివరీ చేయబడిన ఆఫీస్ స్పేస్‌లో 46శాతం హైదరాబాద్ వాటా ఉందన్నారు. సగటు లావాదేవీ అద్దె నెలకు చదరపు అడుగుకి రూ.65.3గా ఉందని పేర్కొంది.

కొత్త విక్రేతలకు మీషో అవకాశాలు

జీఎస్‌టీయేతర సదుపాయం

హైదరాబాద్ : ఇ-కామర్స్ వేదిక మీషో దేశంలోని లక్షలాది మంది కొత్త విక్రేతలకు విస్తృత అవకాశాలు కల్పిస్తున్నట్లు ఆ సంస్థ తెలిపింది. ఆన్‌లైన్‌లో హద్దులు లేని అవకాశాలు అందించడానికి జీఎస్‌టీయేతర విక్రేతల కోసం ప్లాట్‌ఫామ్‌ను రూపొందిం చామని.. 2023 అక్టోబర్ 1 నుంచి విక్రయాలను ప్రారంభించుకోవచ్చని పేర్కొంది. ఇ-కామర్స్ సంస్థలు ఇటీవల జీఎస్‌టి కౌన్సిల్‌కు చేసిన వినతితో ఇప్పుడు రూ.40 లక్షల వరకు టర్నోవర్ కలిగిన సంస్థలు ఈ సదుపాయాన్ని ఉపయోగించుకోవచ్చని తెలిపింది. 2027 నాటికి కోటి మంది అమ్మకందారులను డిజిటలైజ్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు మీషో తెలిపింది.

అల్పాహారం గా బాదంపప్పును తీసుకుంటే బరువు నిర్వహణకు తోడ్పడుతుంది..

నవతెలంగాణ-హైదరాబాద్ : బాదం, ఆహారం నాణ్యతను మెరుగుపరుస్తుందని మరియు బరువు నిర్వహణలో బాదములు సహాయపడతాయని శాస్త్రీయ ఆధారాలతో రెండు కొత్త అధ్యయనాలు వెల్లడించాయి. అధిక బరువు లేదా ఊబకాయం ఉన్న వ్యక్తులు తీసుకునే తక్కువ కేలరీల ఆహారంలో బాదం జోడించడం వల్ల బరువు తగ్గేందుకు కూడా అవకాశం వుంది. మొదటి అధ్యయనం, ఒబేసిటీ(Obesity)లో ప్రచురించబడింది. ఆల్మండ్ బోర్డ్ ఆఫ్ కాలిఫోర్నియా దీనికి నిధులు సమకూర్చింది. 25-65 సంవత్సరాల వయస్సు గల 140 మంది ఆస్ట్రేలియన్లు అధిక బరువు లేదా ఊబకాయం సమస్య గురించి తొమ్మిది నెలల పాటు అధ్యయనం చేశారు. అధ్యయనం యొక్క మొదటి మూడు నెలల కాలంలో , అధ్యయనంలో పాల్గొన్న వారికి గింజలు లేని లేదా బాదం-సమృద్ధమైన ఆహారం అందించటం తో పాటుగా రోజువారీ కేలరీలను 30% తగ్గించారు. ఈ రెండురకాల డైట్ లలో అధ్యయనం లో పాల్గొన్న వారు సగటున 15 పౌండ్లు (7 కిలోలు) కోల్పోయారు మరియు తరువాతి ఆరు నెలల్లో దాదాపు 2 పౌండ్ల (సుమారు 1 కిలోలు) బరువు తగ్గడం కొనసాగించారు.

ఈడీకి సుప్రీంకోర్టు మొట్టికాయలు



న్యూఢిల్లీ: అరెస్టులపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)కి సుప్రీంకోర్టు బుధవారం మొట్టికాయ లేసింది. కేసుల దర్యాప్తు సమయంలో ఈడీ కక్ష సాధింపు చర్యలకు పాల్పడకూడదనీ, చట్ట ప్రకారం వ్యవహరించాలని హెచ్చరించింది. మనీలాండరింగ్ కేసులో గురుగ్రామ్ కంపెనీకి చెందిన రియల్టీ గ్రూప్ ఎం3ఎం డైరెక్టర్లు బసంత్ బన్సాల్, పంకజ్ బన్సాల్‌ల అరెస్టులను మంగళవారం కొట్టివేసిన సుప్రీంకోర్టు ఈడీపై ఆగ్రహం వ్యక్తంచేసింది. ఈ తీర్పు బుధవారం నోట్ చేయబడింది.

తమ అరెస్టులను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌లను పంజాబ్, హర్యానా హైకోర్టు కొట్టివేయడంతో .. వారు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. జూన్ 14న బన్సాల్‌ను విచారణకు రావాల్సిందిగా సమన్లు జారీ చేశారని, అదే రోజు ఈడీ నమోదు చేసిన మరో కేసులో అరెస్ట చేశారని సుప్రీంకోర్టు పేర్కొంది. ఈడీ ప్రతి చర్యా పాదర్శకంగా, ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని సుప్రీంకోర్టు పేర్కొంది. కానీ, ఈ కేసులో దర్యాప్తు సంస్థ తన అధికారాలను, విధులను అనుసరించడంలో విఫలమైందని వాస్తవాలు నిరూపించాయని పేర్కొంది. ఈడీ కక్ష సాధింపు చర్యలకు పాల్పడకూడదని, చట్టబద్ధంగా వ్యవహరించాలని ఆదేశించింది. ప్రశ్నలకు నిందితులు సమాధానం ఇవ్వకపోవడంతో అరెస్టు చేయడం సరికాదని హెచ్చరించింది. మనీలాండ రింగ్ చట్టం కింద వారు నేరానికి పాల్పడ్డారని చెప్పేందుకు కచ్చితమైన ఆధారాలను సేకరించి అరెస్టు చేయాలి తప్ప సమన్లకు సరిగా స్పందించలేదని ఎవరినీ అరెస్టు చేయకూడదని పేర్కొంది. అరెస్టు సమయంలో అందుకు గల కారణాలను కూడా నిందితులకు లిఖితపూర్వకంగా అందించాలని సుప్రీంకోర్టు పేర్కొంది. ఈడి మాజీ ప్రత్యేక న్యాయమూర్తి సుధీర్ పర్మార్, అతని మేనల్లుడు రూప్ కుమార్ బన్సాల్ (రియల్టీ సంస్థలో మూడో భాగస్వామి) లంచం ఆరోపణ కేసులో బన్సాల్ సోదరులను ఈడి అరెస్ట్ చేసింది. దీంతో రూప్ కుమార్ బన్సాల్, బసంత్ బన్సాల్‌లపై సుధీర్ పర్మార్ అభిమానం చూపుతున్నట్లు విశ్వసనీయ సమాచారం ఉందని ఈడి కోర్టుకు తెలిపింది.

స్పీకర్‌కు ఉద్వాసన

- అమెరికా చరిత్రలో తొలిసారి



న్యూయార్క్ : అమెరికా ప్రతినిధుల సభ స్పీకర్ కెవిన్ మెకార్థీని పదవి నుంచి దించేశారు. ఆయనకు వ్యతిరేకంగా రిపబ్లికన్ పార్టీ నేత మ్యాట్ గేజ్ అవిశ్వాస తీర్మానం తీసుకొచ్చారు. దీనిపై ఓటింగ్ చేపట్టి మెకార్థీని తొలగించారు. ఇలా ఓ స్పీకర్‌ను బలవంతంగా పదవి నుంచి తొలగించడం అమెరికా చరిత్రలోనే తొలిసారి చోటుచేసుకుంది. సుదీర్ఘ ఓటింగ్ పక్రియ తర్వాత ఈ ఏడాది జనవరిలోనే మెకార్థీ స్పీకర్ పదవి చేపట్టారు. 10 నెలలు కూడా తిరగకుండానే అమెరికా ప్రతినిధుల సభ ఆయనకు ఉద్వాసన పలకడం గమనార్హం.

ఆ ఒప్పందమే కారణమా?

గతేడాది జరిగిన మధ్యంతర ఎన్నికల్లో అమెరికా కాంగ్రెస్ (పార్లమెంటు) ఎగువసభ సెనెట్‌ను అధికార డెమోక్రటిక్ పార్టీ కైవసం చేసుకొంది. కానీ, ప్రజాప్రతినిధుల సభలో మెజారిటీ సాధించలేక పోయింది. దిగువసభలోని మొత్తం 435 సీట్లకు డెమోక్రాట్లు 213 సీట్లు గెలిస్తే, ప్రతిపక్ష రిపబ్లికన్లు అంతకు తొమ్మిది సీట్లు ఎక్కువగా 222 సీట్లతో మెజారిటీ పక్షంగా నిలిచారు. అయినప్పటికీ సభాపతిని ఎన్నుకోవడానికి రిపబ్లికన్లు ఆపసోపాలు పడ్డారు. పార్టీలో అంతర్గత విభేదాల కారణంగా రిపబ్లికన్ల మధ్య అంత సులువుగా ఏకాభిప్రాయం కుదరలేదు. నాలుగు రోజుల పాటు ఏకంగా 15 దఫాలు ఓటింగ్ నిర్వహించగా.. చివరకు కెవిన్ మెకార్థీ స్పీకర్‌గా ఎన్నికయ్యారు. అయితే, ఆ సమయంలో మెకార్థీ.. పదవిని చేజిక్కించుకోవడం కోసం పార్టీ నేతలతో ఓ ఒప్పందం చేసుకున్నారు. తన ఉద్వాసనకు ఒక్క రిపబ్లికన్ సభ్యుడు డిమాండ్ చేసినా అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్‌కు సమ్మతిస్తానన్న అన్నారు. ఇప్పుడదే ఒప్పందంతో మెకార్థీపై రిపబ్లికన్ నేత మ్యాట్ గేజ్ అవిశ్వాసం తీసుకొచ్చారు. దీనిపై ఓటింగ్ చేపట్టి మెకార్థీని తొలగించారు.

దేశంలో 20 నకిలీ వర్సిటీలు

అమాయక విద్యార్థులను మోసం చేస్తున్నారంటూ యూజీసీ లేఖలు

న్యూఢిల్లీ: దేశంలో 20 నకిలీ విశ్వవిద్యాలయాలు నడుస్తున్నాయని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) తెలిపింది. వీటిలో అత్యధిక వర్సిటీలు దేశ రాజధాని ఢిల్లీలో కొనసాగుతున్నాయని వివరించింది. ఆంధ్రప్రదేశ్, కర్నాటక, కేరళ, మహారాష్ట్ర, పుదుచ్చేరి, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో బూటకపు యూనివర్సిటీలు కార్యకలాపాలు సాగిస్తున్నాయి. ఈ మేరకు ఆయా యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్లకు యూజీసీ ఓ లేఖ రాసింది. 1956వ సంవత్సరపు యూజీసీ చట్టంలోని సెక్షన్ 2(ఎఫ్) లేదా సెక్షన్ 3 ప్రకారం వాటిని యూనివర్సిటీలుగా పరిగణించలేమని ఆ లేఖలో స్పష్టం చేశారు. ఈ సంస్థలు యూనివర్సిటీ పేరిట చలామణి అవుతూ అమాయకులైన విద్యార్థులను మోసం చేసి, డిగ్రీలు ఇస్తున్నాయని తెలిపింది. 'మీ మోసపూరిత చర్య కారణంగా అనేక మంది విద్యార్థులు ఇబ్బంది పడడం ఆందోళన కలిగిస్తోంది' అని ఆ లేఖలో నకిలీ యూనివర్సిటీలను తూర్పార పట్టింది.

నకిలీ వర్సిటీలలో ఎనిమిది రాజధాని ఢిల్లీలోనే ఉన్నాయి. ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అండ్ ఫిజికల్ హెల్త్ సైన్సెస్ రాష్ట్ర ప్రభుత్వ యూనివర్సిటీ (అలీపూర్), కమర్షియల్ యూనివర్సిటీ లిమిటెడ్ (దర్యాగంజ్), యునైటెడ్ నేషన్స్ యూనివర్సిటీ, ఒకేషనల్ యూనివర్సిటీ, ఏడీఆర్-సెంట్రిక్ జ్యూరిడికల్ యూనివర్సిటీ, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్, విశ్వకర్మ ఓపెన్ యూనివర్సిటీ ఫర్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్, రోహిణిలోని ఆధ్యాత్మిక్ విశ్వవిద్యాలయ సంస్థలు దేశ రాజధానిలోనే కార్యకలాపాలు సాగిస్తున్నాయి.

నకిలీ యూనివర్సిటీల జాబితాలో క్రైస్ట్ న్యూ టెస్టామెంట్ డీమ్డ్ యూనివర్సిటీ (గుంటూరు), బైబిల్ ఓపెన్ యూనివర్సిటీ ఆఫ్ ఇండియా (విశాఖపట్నం), బడగాన్వీ సర్కార్ వరల్డ్ ఓపెన్ యూనివర్సిటీ ఎడ్యుకేషన్ సొసైటీ (బెల్గాం), సెయింట్ జాన్స్ యూనివర్సిటీ (కిషనట్టం), రాజా అరబిక్ యూనివర్సిటీ (నాగపూర్), శ్రీ బోధి అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ (పుదుచ్చేరి), గాంధీ హిందూ విద్యాపీఠ్ (అలహాబాద్), నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ ఎలక్ట్రో కాంప్లెక్స్ హోమియోపతి (కాన్పూర్), నేతాజీ సుభాష్ చంద్రబోస్ యూనివర్సిటీ (అలీఘర్), భారతీయ శిక్షా పరిషత్ (లక్నో), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆల్టర్నేటివ్ మెడిసిన్, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆల్టర్నేటివ్ మెడిసిన్ అండ్ రిసెర్ప్ (పశ్చిమ బెంగాల్) ఉన్నాయి.

వెయ్యిసార్లు దాడులు చేసినా..

- ఒక్కపైసా కూడా గుర్తించలేకపోయారు : కేజ్రీవాల్



న్యూఢిల్లీ: ఆప్ నేత సంజయ్ సింగ్‌కు మద్దతుగా మోడీ ప్రభుత్వంపై ఆ పార్టీ అధ్యక్షుడు, ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ బుధవారం విరుచుకుపడ్డారు. కేంద్రం వెయ్యిసార్లకు పైగా సోదాలు జరిపినా అక్రమ సంపాదన కింద ఒక్క పైసాను కూడా గుర్తించలేక పోయారని అన్నారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసుకు సంబంధించి ఆప్ నేత సంజయ్ సింగ్ నివాసంలో బుధవారం ఉదయం నుండి సోదాలు జరుపుతున్న సంగతి తెలిసిందే. " గత ఏడాది కాలంగా చూస్తున్నాం. మద్యం కుంభకోణం పేరుతో కేంద్రం హడావిడీ చేస్తోంది. వెయ్యికి పైగా దాడులు నిర్వహించగా.. ఒక్క పైసా కూడా రికవరీ కాలేదు" అని అన్నారు.

ఏడాది కాలంగా కేంద్రం 'స్కామ్' అని ఆరోపిస్తూనే ఉన్నారని..తాను విచారణ చేసానని.. స్కామ్ జరగలేదని అన్నారు. సంజయ్ సింగ్ నివాసంలోనూ ఏమీ గుర్తించలేదని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కేంద్రానికి ఓడిపోతామనే భయం పట్టుకుందని ఎద్దేవా చేశారు. దీంతో ఓడిపోయే (అధికార) పక్షం చివరి ప్రయత్నంగా ఈ దాడులు కనిపిస్తున్నాయని అన్నారు. ప్రతిపక్షనేతలతో పాటు ప్రత్యర్థులను, విమర్శకులను వేధించేందుకు మోడీ ప్రభుత్వం దర్యాప్తు సంస్థలను ప్రయోగిస్తోందని మండిపడ్డారు. న్యూస్ క్లిక్ కార్యాలయంపై దాడులు కూడా ఇందులో భాగమేనని పేర్కొన్నారు. " నిన్న జర్నలిస్టులపై దాడులు చేశారు. ఈ రోజు సంజయ్ సింగ్ వంతు.. ఎన్నికల వరకు ఆగండి...దాడులు ఇంకా తీవ్రతరం కావచ్చు' అని అన్నారు.

భూకుంభకోణం కేసులో లాలూకు బెయిల్



న్యూఢిల్లీ: భూ కుంభకోణం కేసులో రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్‌జేడీ) అధ్యక్షుడు లాలూ ప్రసాద్ యాదవ్‌కి ఢిల్లీ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఇదే కేసుకు సంబంధించి ఆయన భార్య రబ్రీదేవి, కుమారుడు, బీహార్ ఉప ముఖ్యమంత్రి తేజస్వియాదవ్‌లకూ బెయిల్ జారీ చేసింది. ప్రత్యేక సీబీఐ జడ్జి గీతాంజలి గోయల్ బుధవారం బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. 2004-2009 మధ్య లాలూ కేంద్రమంత్రిగా ఉన్న సమయంలో రైల్వేలో ఉద్యోగాలు ఇప్పించేందుకు కొందరు అభ్యర్థుల నుంచి భూములు తీసుకున్నారంటూ లాలూతో పాటు మరో 15 మందిపై గతేడాది మేలో సిబిఐ కేసు నమోదుచేసిన సంగతి తెలిసిందే. ఇదే కేసులో ఈ ఏడాది జులై 3న సీబీఐ చార్జిషీట్ దాఖలు చేసింది. రైల్వేలోని వివిధ జోన్‌లలో గ్రూప్ డి పోస్టుల్లో పలువురిని నియమించినట్లు పేర్కొంది. ఈ ఏడాది సెప్టెంబరు 22న ఈ కేసులో విచారణకు హాజరుకావాలని నిందితులకు సమన్లు జారీ చేసింది.

నమ్మశక్యం కాని ధరతో నథింగ్ ఫోన్ (2)

నవతెలంగాణ-హైదరాబాద్ : లండన్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న కన్స్యూమర్ టెక్ బ్రాండ్, నథింగ్ ఇటీవల విడుదల చేసిన ఫోన్(2), అసలు ధర INR 44,999/-, ఇప్పుడు అక్టోబర్ 8 న ప్రారంభమయ్యే ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డేస్ సేల్‌లో తగ్గింపు ధరతో INR 32,999/- కు లభిస్తుంది. ప్లస్ మెంబర్‌లు నథింగ్ పై ప్రత్యేక ధరకు ఒక రోజు ముందుగానే పొందగలరు. ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డేస్ సేల్ సందర్భంగా నథింగ్ ఫోన్ (2)ని కొనుగోలు చేయడానికి ప్రధాన కారణాలు ఇక్కడ ఉన్నాయి : ప్రీమియం పనితీరు: స్నాప్ డ్రాగన్ 8+ Gen 1 మొబైల్ ప్లాట్‌ఫారమ్ మరియు 4700 mAh బ్యాటరీతో ప్యాక్ చేయబడిన ఫోన్ (2) వేగవంతమైన పనితీరు మరియు ఎక్కువ సేపు నిలిచి వుండే బ్యాటరీని అందిస్తుంది. వినియోగదారులు వేగంగా మరియు వైర్‌లెస్‌గా ఛార్జ్ చేయవచ్చు. 20 నిమిషాల కంటే తక్కువ వ్యవధిలో 50% ఇది ఛార్జ్ అవుతుంది.

48 గంటల్లో 59 మంది మృతి

మహారాష్ట్రలోని రెండు ప్రభుత్వ ఆస్పత్రుల్లో దారుణం

- ఉన్నత స్థాయి విచారణకు సీఎం ఆదేశం

ముంబయి : మహారాష్ట్ర ప్రభుత్వ ఆస్పత్రుల్లోన మృత్యు ఘంటికలు మోగుతున్నాయి. గత 48 గంటల్లో రెండు ఆస్పత్రుల్లో మొత్తం 59 మరణాలు నమోదయ్యాయి. నాందేడ్‌లోని శంకర్‌రావ్ చవాన్ ఆస్పత్రిలో 35, ఔరంగాబాద్‌లోని ఘాటి ఆస్పత్రిలో 24 మంది మరణించారు. ఈ ఘటనలపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే స్పందించారు. నాందేడ్, ఘాటి మరణాలను తీవ్రంగా పరిగణించారు. ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించారు. మందుల కొరత, వైద్యులు అందుబాటులో లేకపోవడం వల్లే నాందేడ్, ఘాటిలో మరణాలు జరిగాయని ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను ఆయన కొట్టిపారేశారు. " దర్యాప్తు కమిటీ కనుగొన్న తర్వాత దోషులు శిక్షించబడతారు. మేము ఈ సంఘటనలను తీవ్రంగా పరిగణిస్తున్నాం. ఔరంగాబాద్‌లోని నాందేడ్, ఘాటిలోని ఆస్పత్రులను సందర్శించి నివేదిక సమర్పించడానికి మంత్రి, కార్యదర్శి, అధికారుల బందాన్ని పంపాము"అని షిండే చెప్పారు.

అయితే, మందుల కొరత, వైద్య సిబ్బంది అందుబాటులో లేకపోవడం వల్లనే 16 మంది చిన్నారులు సహా 35 మంది మృతి చెందారని కాంగ్రెస్ మాజీ ముఖ్యమంత్రి అశోక్ చవాన్ ఆరోపించారు. "మరో 70 మంది పరిస్థితి విషమంగా ఉంది. తెలియని కారణాల వల్ల మందుల సరఫరా మరియు వైద్యుల నియామకం నిలిచిపోయి చాలా మంది ప్రాణాలను బలిగొన్నాయని మాకు తెలిసింది. రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతగా నిర్ణయించి, వ్యవస్థను మెరుగుపరచాలి" అని ఆయన అన్నారు.

రాష్ట్ర ప్రజారోగ్య శాఖ ఔషధాల కొనుగోలుకు 40 శాతం కమీషన్ డిమాండ్ చేయడంతో మందుల సరఫరా కాంట్రాక్టు నిలిచిపోయిందని మహారాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు నానా పటోలే ఆరోపించారు. థానే మునిసిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలోని సివిక్ ఆస్పత్రిలో ఇంతకుముందు 17 మంది మరణించారనీ, అయితే అలాంటి విషాదాల నుంచి ఇప్పటివరకు గుణపాఠం నేర్చుకోలేదని ఆయన అన్నారు. "రాష్ట్రంలో ప్రజారోగ్య వ్యవస్థ అవినీతి వ్యాధితో బాధపడుతున్నది. మొత్తం వ్యవస్థ వెంటిలేటర్‌పై ఉంది. ప్రభుత్వాస్పత్రుల్లో సరిపడా వైద్యులు, సిబ్బంది లేకపోవడంతో పాటు మందుల కొరత కూడా ఉన్నది. ఆస్పత్రుల్లో పరికరాలు పనిచేయక నిరుపయోగంగా ఉన్నాయి. ప్రధాన నగరాల్లో ఆరోగ్య సేవల పరిస్థితి ఇలా ఉంటే గ్రామీణ ఆస్పత్రుల పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చు. రాష్ట్ర ప్రభుత్వంపై ఐపీసీ 302 కింద నేరపూరిత హత్య కేసు నమోదు చేయాలి" అని పటోల్ డిమాండ్ చేశారు. ఎంఎన్ఎస్ చీఫ్ రాజ్ థాకరే కూడా ట్రిపుల్ ఇంజన్ ప్రభుత్వం సామాన్య ప్రజలకు ప్రజారోగ్యం అందించడంలో విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

రెండేండ్లుగా విచారణ

- 201 మంది సాక్షుల్లో నిలిచింది నలుగురు మాత్రమే
- లఖింపూర్ ఖేరీ ఘటనలో లేని పురోగతి

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన యూపీలోని లఖింపూర్ ఖేరీ ఘటనకు రెండేండ్లు గడిచాయి. ఇందులో ఇప్పటికీ విచారణ కొనసాగుతున్నది. 2021లో తీసుకొచ్చిన వివాదాస్పద మూడు వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన నిరసనలో ఎనిమిది మంది మరణించడం దేశవ్యాప్త ఆగ్రహజ్వాలలను రేకెత్తించింది. భారతదేశంలో అత్యధిక జనాభా కలిగిన రాష్ట్రంగా కొన్ని నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి అజయ్ కుమార్ మిశ్రాకు చెందిన కారు నిరసన చేస్తున్న రైతుల పైకి ఎక్కించటంతో నలుగురు రైతులు, ఒక స్థానిక జర్నలిస్టు (మరో ముగ్గురు వ్యక్తులు గుంపు చేతిలో మరణించారు) మరణించారు. ఇది దర్యాప్తును పర్యవేక్షించడానికి సుప్రీంకోర్టును ప్రేరేపించింది. మంత్రి కుమారుడు ఆశిష్ మిశ్రా ఈ సంఘటనకు సంబంధించిన ప్రధాన కేసులో కీలక నిందితుడిగా పేర్కొనబడ్డారు. హత్యకు గురైన మరో ముగ్గురితో సంబంధం ఉన్న రెండో కేసు సైతం ఉన్నది. ఇందులో ఒక సంవత్సరం పాటు జైలులో కూడా గడిపారు.

రెండేళ్లు గడిచినా ఈ కేసు విచారణలో పురోగతి కనిపించటం లేదు. ఉన్నత స్థాయి విచారణ స్థానిక కోర్టు ఆధ్వర్యంలో సాగుతున్నది. ఈ కేసులో జనవరి 12న విచారణ ప్రారంభించిన అదనపు జిల్లా న్యాయమూర్తి సునీల్ కుమార్ వర్మ ముందు 171 మంది ప్రాసిక్యూషన్ సాక్షులలో నలుగురు మాత్రమే తమ వాంగ్మూలాలను నమోదు చేయటం గమనార్హం. దాదాపు 30 మంది సాక్షుల జాబితాను డిఫెన్స్ సమర్పించింది. 2021లో హత్యకు గురైన రైతు గుర్విందర్ సింగ్ తండ్రి జగ్జీత్ సింగ్ ఆ రోజు కోర్టుకు హాజరైన ప్రాసిక్యూషన్ తరపు మొదటి సాక్షి. అప్పటి నుంచి మరో ముగ్గురు సాక్షులు కోర్టు ముందు నిలువగా, ఐదో సాక్షి వాంగ్మూలం కొనసాగుతున్నది.



దేశంలో, రాష్ట్రంలో ప్రతిపక్షం బలోపేతం కావాలి

ఆదర్శనేత దేవేందర్‌గౌడ్

- 'అంతరంగం' పుస్తకావిష్కరణలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

దేశంలో, రాష్ట్రంలో ప్రతిపక్షం బలోపేతం కావాలని మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు వ్యాఖ్యానించారు. అప్పుడే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందని చెప్పారు. చట్టసభల్లో చర్చకు అవకాశం ఇచ్చి, పటిష్టమైన చర్చల ద్వారా ప్రభుత్వాలను నిలదీయాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజల ఆస్తులను ధ్వంసం చేస్తే నష్టం ప్రజలకేనని చెప్పారు. ఈచర్యలు ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తాయని చెప్పారు. బుధవారం హైదరాబాద్‌లోని ఓక హోటల్‌లో మాజీ మంత్రి, రాజ్యసభ సభ్యులు తూళ్ల దేవేందర్‌గౌడ్ తన రాజకీయ అనుభవాలతో కూడిన ' అంతరంగం ' పుస్తకంతోపాటు రాజ్యసభ, అసెంబ్లీల్లో చేసిన ప్రసంగ పాఠాల పుస్తకాలను ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా హాజరైన వెంకయ్యనాయుడు మాట్లాడుతూ రాజకీయాల్లో శత్రువులు ఉండరనీ, ప్రత్యర్థులు మాత్రమే ఉంటారని అభిప్రాయపడ్డారు. అప్పట్లో మాకు ఇందిరాగాంధీని రాజకీయ ప్రత్యర్థిగా మాత్రమే చూశామని అన్నారు. అలాగే కమ్యూనిస్టులను సిద్ధాంత ప్రత్యర్థులుగా మాత్రమే పరిగణించామన్నారు. అప్పట్లో సభల్లో అర్థవంతమైన చర్చలు జరిగాయనీ, ఇప్పుడు దారుణంగా పడిపోయాయని గుర్తు చేశారు. కులం, మతం, వర్గం, ప్రాంతాల పేరిట గొడవలు పడాల్సిన అవసరం లేదన్నారు. దీనిమూలంగా ఐక్యత దెబ్బతింటుందని వ్యాఖ్యానించారు. సభల్లో రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాలనీ, ప్రజాసమస్యలపై చర్చించాలని చెప్పారు. దేవేందర్‌గౌడ్ ఆదర్శ నేత అని అభినందించారు. ఆయన రాసిన పుస్తకాలను అందరూ చదవాలని పేర్కొన్నారు. ప్రజల తీర్పును అందరూ గౌరవించాలని కోరారు. పదవీ విరమణ మాత్రమే చేశాననీ, పెదవీ విరమణ చేయాలని అభిప్రాయపడ్డారు. పత్రికలు ప్రజాస్వామ్యాన్ని కాపాడటంలో కీలకంగా ఉండాలని చెప్పారు. పత్రికలు అద్దంలా ఉండాలనీ, ప్రజల అభిప్రాయాలకు దర్పణంగా కనిపించాలని వివరించారు. ఎన్టీఆర్, నర్రా రాఘవరెడ్డిలను ఈసందర్భంగా వెంకయ్యఆయుడు గుర్తు చేశారు. రాజ్యసభ సభ్యులు కేఆర్ సురేశ్‌రెడ్డి మాట్లాడుతూ దేవేందర్‌గౌడ్ సభల్లో స్టేట్స్‌మెన్‌లా వ్యవహరించారని ప్రశంసించారు. అప్పటికి, ఇప్పటికీ సభల్లో విలువలు ఘోరంగా పడిపోతున్నాయని వివరించారు. మంత్రి దేవేందర్‌గౌడ్ సమర్థవంతం పనిచేశారని చెప్పారు. అంతరంగం పుస్తక రచయిత, మాజీ హోంమంత్రి తూళ్ల దేవేందర్‌గౌడ్ మాట్లాడుతూ రాజ్యసభ, శాసనసభల్లో చేసిన ప్రసంగాల ఆధారంగా మూడు పుస్తకాలు, రాజకీయాలు, ఇతర అంశాలపై అంతరంగం పుస్తకం రాసినట్టు చెప్పారు. నాడు ప్రజాస్వామ్యయుతంగా సభను నడిపించారనీ, ఇప్పుడు అవి కరువు అవుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమానికి దేవేందర్‌గౌడ్ కుమారుడు విజయేందర్ అధ్యక్షత వహించగా, సీనియర్ జర్నలిస్టు విక్రమ్ పూలే వందన సమర్పణ చేశారు. దేవేందర్‌గౌడ్ భార్య వినోద, కుమారుడు వినయేందర్, వీరేందర్, ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఎన్నికల కోసమే ఎన్టీఆర్ జపం

- జూనియర్ స్పందించకపోతే పట్టించుకోను : బాలకృష్ణ వ్యాఖ్యలు

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

తెలంగాణలో ఎన్నికలు వస్తున్నాయని కొందరు ఇప్పుడు తన తండ్రి ఎన్టీఆర్ జపం చేస్తున్నారని సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యాఖ్యానించారు. బుధవారం హైదరాబాద్‌లోని ఎన్టీఆర్‌భవన్‌లో తెలంగాణ టీడీపీ కార్యకర్తలతో భేటి అయ్యారు. ఇందులో టీడీపీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ తదితర నేతలు సైతం పాల్గొన్నారు. ఈసందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ చంద్రబాబు అరెస్టుపై సినిమావాళ్లు స్పందించకపోవడాన్ని పట్టించుకోబోనని అన్నారు. త్వరలో తెలంగాణలో ఎన్నికలు ఉన్నాయనీ, ఈ సమయంలో ఏపీలో జరిగిన పరిణామాలు, చంద్రబాబు హయాంలో చేసిన అభివృద్ధి కలిసి వస్తుందన్నారు. బాబు నిజాయితీ గురించి అందరికీ తెలిసిందేనని అన్నారు. రాజకీయ కక్షతోనే ఆయనపై అబద్ధపు కేసులు పెట్టారని వివరించారు. రిమాండ్‌లోకి తీసుకున్నాక సెక్షన్‌లు చెబుతున్నారని చెప్పారు. ప్రతిఒక్కరూ బాబు అరెస్ట్‌ని ఖండిస్తున్నారని పేర్కొన్నారు. ఇంతకాలం తెలంగాణలో టీడీపీ అజ్ఞాతంలో ఉందనీ, ఇప్పుడు మళ్లీ చైతన్యం వస్తున్నదని అభిప్రాయపడ్డారు. రాజకీయ లబ్ధికోసం కాకుండా తెలుగువారి గౌరవం కోసం పనిచేద్దామని అన్నారు. కేసులు, అరెస్ట్‌లకు భయపడేది లేదన్నారు. న్యాయవ్యవస్థపై మాకు నమ్మకం ఉందన్నారు. ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుంటామని వివరించారు. తెలంగాణలో అంతా మసిపూసి మారేడుకాయ చేస్తున్నారని వివరించారు. పార్టీ పునర్వైభవానికి ప్రతిక్షణం పోరాడతామనీ, పొత్తుల గురించి చంద్రబాబు నిర్ణయిస్తారని వివరించారు. తెలంగాణలో టీడీపీ లేదు అన్న వారికి మేమేంటో చూపిస్తామని అన్నారు. ఏపీలో ఒక సైకో పరిపాలన నడుస్తున్నదన్నారు. ప్రజాసంక్షేమం గాలికి వదిలి ప్రతిపక్ష నాయకులను ఇబ్బందిపెట్టే రాజకీయం అక్కడ జరుగుతున్నదన్నారు. 17ఏ సెక్షన్ పాటించకుండా చంద్రబాబును ఎలా అరెస్ట్ చేస్తారనేదే మా ప్రశ్న అని అన్నారు. ఈ విషయంలో కేంద్రం హస్తం ఉందో, లేదో అవగాహన లేదన్నారు. అనవసరంగా ఎవరిపైనా నిందలు వేయమని చెప్పారు.

ఎన్నికల నేపథ్యంలో మరో తాయిలం

- బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్‌కు కృష్ణాజలాల నీటివాటా సమస్య

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

ఎన్నికల నేపథ్యంలో కేంద్రంలోని మోడీ సర్కార్ వరుసబెట్టి తాయిలాలను ప్రకటిస్తున్నది. ఇందుకు కేంద్ర క్యాబినెట్‌లో పలు నిర్ణయాలు చేసి నమ్మబలికే ప్రయత్నం చేస్తున్నది. దాదాపు తొమ్మిదేండ్లుగా పెండింగ్‌లో పెట్టిన అనేక అంశాలను ఎన్నికల తరుణంలో ముందుకుతెచ్చి పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నది. కృష్ణా జలాలపై తెలంగాణ ఏర్పాటైన నెల రోజులకే సీఎం కేసీఆర్ లేఖ రాసినా పట్టించుకోని బీజేపీ ప్రభుత్వం, నాలుగైదు రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ రానున్న నేపథ్యంలో ఫైలును కదిలించింది. ఇటీవల మహబూబ్‌నగర్, నిజామాబాద్ జిల్లాల్లో పర్యటించిన ప్రధాని మోడీ పలు హామీలను గుప్పించారు. పసుపు బోర్డును మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. అలాగే బుధవారం ఢిల్లీల్లో కేంద్ర మంత్రివర్గం కృష్ణా జలాల నీటివాటా సమస్యను తేల్చడానికి ప్రస్తుతం అమల్లో బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్‌కు అప్పగించింది. త్వరలోనే టర్మ్ ఆఫ్ రెఫరెన్స్(మార్గదర్శకాలు) వెలువరిస్తామని ప్రకటించింది.